సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
ప్రజల
# అస్త్రం
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com

ప్రచురణ:, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 219 | గురువారం 28 నవంబర్ 2024 | పేజీలు : 4 | వెల రూ. 5.00

## డాక్యుమెంటరీపై కోర్టును ఆశ్రయించిన ధనుష్...




## విలేకరులు కావలెను..

అస్త్రం తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను.. సీనియర్ రిపోర్టర్స్ కి ప్రాధాన్యత ఇవ్వబడును.. మరిన్ని వివరాలకు సంప్రదించండి.

ఎడిటర్, 89193 45606

# రాజ్యసభ రేసులో కూటమి కీలక నేతలు

- మూడు స్థానాల్లో ఒకటి టీడీపీకి
- మిగతా రెండు సీట్లలో ఒకటి జనసేనకు ఇచ్చే అవకాశం
- దాదాపు ఖరారైనట్టు చెబుతున్న నేతలు
- మూడో స్థానం కోసం టీడీపీ, బీజేపీ మధ్యే పోటీ
- జనసేన నుంచి నాగబాబుకు అవకాశం??



అమరావతి,అస్త్రం న్యూస్

ఆంధ్రప్రదేశ్ కూటమి నేతల్లో రాజ్యసభ రేస్ మొదలైంది. ముగ్గురు వైసీపీ రాజ్యసభ సభ్యుల రాజీనామాతో ఖాళీ అయిన స్థానాలకు ఉపఎన్నిక నోటిఫికేషన్ జారీ చేసింది ఎలక్షన్ కమిషన్. దాంతో, కూటమి పార్టీల మధ్య వేడి రాజుకుంది. మరి, మూడు సీట్లను సమానంగా ముగ్గురూ పంచుకుంటారా? లేక లెక్కల ప్రకారం ముందుకెళ్తారా?. అసలు, రాజ్యసభ రేస్‌లో ఎవరున్నారు?. ఏ పార్టీ నుంచి ఎవరు సీటు ఆశిస్తున్నారనేది హాట్ టాపిక్ గా మారింది..ఏపీలో రాజ్యసభ రేస్ ఉత్కంఠ రేపుతోంది. రాజ్యసభ సభ్యత్వం కోసం పోటీపడుతున్నారూ కూటమి నేతలు.. అయితే, మూడు స్థానాల్లో ఒకటి టీడీపీకి దాదాపు ఖరారైనట్టు చెబుతున్నారు.. మిగతా రెండు సీట్లలో ఒకటి జనసేనకు ఇచ్చే




## ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ సింగిల్ విండోకు కస్టోడియన్ గా ఉంటుంది

- ఎర్ర చందనం అమ్మకాలు, ఎగుమతికి సింగిల్ విండో విధానం కావాలి
- కేంద్రానికి విజ్ఞప్తి చేసిన మంత్రి పవన్ కళ్యాణ్

## నాది బీజేపీ డీఎన్ఏ..




- ప్రశ్నిస్తే నీ డీఎన్ఏ ఏమిటని మాట్లాడుతున్నారు
- ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం సాధించింది
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శలు




## మోదీ నిర్ణయమే ఫైనల్

మా మధ్య ఎలాంటి విభేదాలు లేవు


ఏక్‌నాథ్ షిండే కీలక వ్యాఖ్యలు

## 52 లక్షల టీడీపీ సభ్యత్వాల నమోదు

### నారా లోకేశ్ ను అభినందించిన సీఎం చంద్రబాబు

అమరావతి, అస్త్రం న్యూస్

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు టీడీపీ నేతలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్వల్ప వ్యవధిలోనే 52 లక్షల టీడీపీ సభ్యత్వాలు నమోదు చేయించడంపై పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ను అభినందించారు. సభ్యత్వ నమోదులో తొలి 10 స్థానాల్లో ఉన్న నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, నాయకులను కూడా అభినందించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు ఇచ్చి వారి కష్టానికి తగిన గుర్తింపును ఇచ్చామని అన్నారు. సరైన వ్యక్తిని సరైన చోట ఉంచుతామని చెప్పామని, చెప్పిన మాటను నిలబెట్టుకున్నామని అన్నారు. ఇక, కొత్తగా




పొలిటికల్ గవర్నెన్స్ విధానం తీసుకువచ్చామని చంద్రబాబు వెల్లడించారు

## రిజర్వేషన్ ప్రయోజనాలను పొందేందుకు మత మార్పిడి

- మత మార్పిడికి పాల్పడడం రాజ్యాంగాన్ని మోసం చేయడమే
- మతంపై విశ్వాసం లేకుండా మత మార్పిడి
- మత మార్పిళ్లకు కుల ధ్రువీకరణ పత్రాలు అనుమతించం
- మత మార్పిళ్లపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



## ఇస్రో శుక్రయాన్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్



న్యూఢిల్లీ, అస్త్రం న్యూస్

భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ కీలకమైన మిషన్లు చేపట్టబోతున్నది. వీనస్‌తో పాటు గగన్‌యాన్, చంద్రయాన్-3 ప్రాజెక్టులకు సిద్ధమవుతున్నది. 2028లో ఇస్రో శుక్రయాన్ మిషన్ ప్రయోగించనుండగా.. ఈ ప్రాజెక్టుకు

- మిగతా 2లో పేజిలో

## యువతకు ఉద్యోగాల కల్పనే స్కిల్ సెన్సస్ అంతిమ లక్ష్యం

అమరావతి,అస్త్రం న్యూస్

స్కిల్ సెన్సస్ అంతిమంగా నిరుద్యోగ యువతకు ఉపయోగకరంగా ఉండాలని, యువతకు ఉద్యోగాల కల్పనే స్కిల్ సెన్సస్ అంతిమ లక్ష్యమని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. స్కిల్ సెన్సస్, స్కిల్ డెవలప్ మెంట్ శాఖపై ఉండవల్లి నివాసంలో మంత్రి లోకేశ్ బుధవారం నాడు సమీక్షించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ... ఎసెస్ మెంట్ చేయకుండా కేవలం సెన్సస్ వల్ల ఎటువంటి ఉపయోగం ఉండదని,

రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్

స్కిల్ సెన్సస్, స్కిల్ డెవలప్ మెంట్ శాఖపై సమీక్ష






## గంజాయి విక్రయిస్తే సంక్షేమ పథకాలు కట్

- ఏపీ సర్కార్ సంచలన నిర్ణయం
- గంజాయి నిర్మూలనకు సరికొత్త వ్యూహం
- నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ కు ఈగల్ గా నామకరణం

# రాజ్యసభ రేసులో కూటమి కీలక నేతలు

(మొదటి పేజి (తరువాయి)

అవకాశం ఉందని.. మూడో స్థానం కోసం టీడీపీ, బీజేపీ మధ్యే పోటీ ఉందని అంటున్నారు. ఇక.. టీడీపీ నుంచి బీద మస్తాన్‌రావు, సానా సతీష్, కంభంపాటి రామ్మోహన్‌రావు, గల్లా జయదేవ్ పోటీపడుతున్నట్టు సమాచారం..! అలాగే, జనసేన నుంచి నాగబాబు.. బీజేపీ నుంచి నల్లారి కిరణ్‌కమార్‌రెడ్డి రేస్‌లో ఉన్నట్టు చెబుతున్నారు.అయితే.. ఖాళీ అయిన మూడు స్థానాల్లో రెండింటికి నాలుగేళ్ల చొప్పున పదవీకాలం ఉండగా.. ఒక్కదానికి మాత్రం కేవలం రెండేళ్ల టర్మ్ మాత్రమే మిగులుంది. దాంతో, నాలుగేళ్ల పదవీకాలం ఉన్న సీట్ల కోసమే పోటీ ఎక్కువగా కనిపిస్తోంది. నాలుగేళ్ల టర్మ్ ఉన్న సీట్లలో ఒకటి టీడీపీకి ఖరారైందట. రీసెంట్‌గా రాజ్యసభకు రాజీనామా చేసిన బీద మస్తాన్‌రావే.. మళ్లీ ఈ సీటును దక్కించుకోబోతున్నట్టు సమాచారం. నాలుగేళ్ల టర్మ్ ఉన్న రెండో సీటు కోసం విపరీతమైన పోటీ నడుస్తోంది. ఈ సీటును జనసేనకు ఇస్తే మెగా బ్రదర్ నాగబాబుకు అవకాశం ఇవ్వొచ్చని టాక్. ఒకవేళ రెండేళ్ల టర్మ్ సీటును గాని జనసేనకు కేటాయిస్తే మాత్రం



నాగబాబు తప్పుకోవచ్చనే మాట వినిపిస్తోంది. ఇక, బీజేపీ నుంచి మాజీ సీఎం నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి పేరు ప్రచారంలో ఉంది. కిరణ్‌కు బీజేపీ అధిష్ఠానం హామీ ఇచ్చిందని.. కచ్చితంగా సీటు దక్కొచ్చని అంటున్నారు. ఇక, టీడీపీ నుంచి సీనియర్ లీడర్లు కంభంపాటి రామ్మోహన్‌రావు, గల్లా జయదేవ్ పోటీ పడుతున్నారు. గతంలో 2014 ఎన్నికల తర్వాత ఏపీలో బీజేపీతో కలిసి అధికారం పంచుకున్నప్పుడు ఆ పార్టీకి రెండు రాజ్యసభ సీట్లను ఇచ్చింది.. అనే చర్చ నడుస్తోంది. ప్రస్తుతం జనసేనకు ఏపీ అసెంబ్లీ, మండలితో పాటు లోక్‌సభలో కూడా ప్రాతినిధ్యం ఉంది. రాజ్యసభలో కూడా ఆ పార్టీ అడుగు పెడితే మొత్తం అన్ని చట్టసభల్లో జనసేన ఖాతా తెరచినట్లవుతుంది. జనసేనతో పాటు టీడీపీకి కూడా ప్రస్తుతం రాజ్యసభలో ప్రాతినిధ్యం లేదు. ఈ మూడు రాజ్యసభ బెర్తులు ఏ పార్టీ ఖాతాలో వెళతాయి.. అదృష్ట జాతకులు ఎవరౌతారు అనేదే అత్యంత ఆసక్తికరం.అయితే, గత కొన్నేళు ్లగా రాజ్యసభలో టీడీపీ ప్రాతినిధ్యం కోల్పోయింది. దీంతో తిరిగి పూర్వ వైభవం దిశగా ప్రస్తుతం అడుగులు వేస్తోంది. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ముగ్గురు వైఎస్ఆర్సీపీ సభ్యులు రాజీనామా చేయడంతో ఏర్పడ్డ మూడు ఖాళీల విషయంలో సీఎం చంద్రబాబు నిర్ణయం ఎలా ఉండబోతుంది అనేది.. ఆసక్తికరంగా మారింది.ఏపీలో మొత్తం 175 అసెంబ్లీ స్థానాలు ఉండగా 164 సీట్లలో ఎన్డీయే కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించారు. ఒక్క రాజ్యసభ అభ్యర్థి విజయం సాధించాలంటే కనీసం 25 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం. ప్రస్తుతం వైఎస్ఆర్సీపీకి ఉన్న ఎమ్మెల్యేలు 11 మంది మాత్రమే. దీంతో ఆ పార్టీ రాజ్యసభ బరిలో నిలిచేందుకు కూడా అవకాశం లేదు.. దీంతో మున్ముందు ఖాళీ అయ్యే రాజ్యసభ స్థానాలన్నీ టీడీపీ కూటమికే దక్కనున్నాయి.

## యువతకు ఉద్యోగాల కల్పనే స్కిల్ సెన్సస్ అంతిమ లక్ష్యం

ఫ్రీ ఎసెస్ మెంట్ కూడా వేగంగా పూర్తిచేయాలని అన్నారు. సెన్సస్ తోపాటే యువత, విద్యార్థుల అర్హతలకు సంబంధించిన సర్టిఫికెట్లను కూడా ఇంటిగ్రేట్ చేయాలని, దీనివల్ల వారికి ఉద్యోగావకాశాలు మెరుగవుతాయని తెలిపారు. బేసిక్ ఎసెస్ మెంట్ చేయడానికి ఇన్ఫోసిస్ సంస్థ అంగీకరించినట్లు అధికారులు చెప్పారు. ఎన్యుమరేషన్ సమయంలో ఇళ్లవద్ద అందుబాటులో లేనివారు యాప్ ద్వారా సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకునే అవకాశాన్ని కల్పించినట్లు వారు తెలిపారు. సెన్సస్ పూర్తయిన తర్వాత జె.పాల్ సంస్థ ద్వారా ఎనలిటిక్స్ కూడా త్వరితగతిన పూర్తిచేయాలని మంత్రి సూచించారు. స్కిల్ సెన్సస్ తర్వాత పూర్తిస్థాయి సమాచారాన్ని వివిధ పరిశ్రమలు, సంస్థలకు అందుబాటులోకి తెస్తే వారికి అవసరమైన వారిని రిక్రూట్ చేసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. రాష్ట్రానికి పెద్దఎత్తున తరలివస్తున్న కంపెనీ యాజమాన్యాలతో మాట్లాడి వారికి ఏవిధమైన సిబ్బంది అవసరమో తెలుసుకోవాలని, సంబంధిత అర్హతలుగల అభ్యర్థుల సమాచారాన్ని వారికి అందుబాటులో ఉంచాలన్నారు. సెన్సస్ డాటాను లింక్డ్ ఇన్, నౌకరీ. కామ్, జాబ్ ఎక్స్ తదితర సంస్థలకు అనుసంధానిస్తే ఆయా ఏజన్సీల ద్వారా కూడా ఉద్యోగావకాశాలు లభిస్తాయమని మంత్రి తెలిపారు.

ఉద్యోగార్థుల కచ్చితమైన సమాచారం కోసం పీఎఫ్, ఈఎస్ఐ, జీఎస్టీ వంటి శాఖల సమాచారాన్ని కూడా ఇంటిగ్రేట్ చేయాలని సూచించారు. స్కిల్ డెవలప్ స్పెషల్ ప్రాజెక్టులపైనా మంత్రి నారా లోకేశ్ సమీక్షించారు. ట్రైన్ అండ్ హైర్ ప్రాతిపదికన వివిధ యూనివర్సిటీల్లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా శిక్షణ ఇచ్చేందుకు ఐబిఎం, మైక్రోసాఫ్ట్ కంపెనీలు అంగీకారం తెలిపినట్లు అధికారులు తెలిపారు.

నేషనల్ అకాడమీ ఆఫ్ కన్ స్ట్రక్షన్ (న్యాక్) ఆధ్వర్యంలో అమరావతిలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుచేసి, నిర్మాణ రంగ కార్మికులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి సూచించారు. దీనిపై ఇప్పటికే ఎల్ అండ్ టి సంస్థతో చర్చలు జరుపుతున్నట్లు అధికారులు వివరించారు. రాష్ట్ర రాజధాని అమరావతిలో పెద్దఎత్తున నిర్మాణ కార్యకలాపాలు జరగనున్నందున నిర్మాణరంగానికి సంబంధించిన కంపెనీలను రప్పించి శిక్షణ ఇప్పించాలని మంత్రి సూచించారు.

## మోదీ నిర్ణయమే ఫైనల్

ముంబై, నవంబర్ 27

మహారాష్ట్రలో సీఎం పదవిపై ఉత్కంఠ కొనసాగుతున్న వేళ, రాష్ట్రపు అపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన తనకు ఎలాంటి అసంతృప్తి లేదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి పదవిపై ఎలాంటి నిర్ణయమైనా ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా నిర్ణయమే తుది నిర్ణయమని ఆయన పేర్కొన్నారు. బుధవారం థానేలో తన నివాసంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన ఈ విషయాన్ని స్పష్టం చేశారు."పోరాటం నా రక్తంలో ఉంది,"అని ఏక్‌నాథ్ చెప్పారు.మహాయుతి గెలుపు కోసం ఆయన పలు సంవత్సరాల పాటు కార్యకర్తగా పనిచేసినట్లు పేర్కొన్నారు."నేను ఒక కార్యకర్తగా పని చేసి ఒక కార్యకర్తలా చెప్పులు అరిగేలా తిరిగానని పేర్కొన్నారు"అని తెలిపారు.

## 52 లక్షల టీడీపీ సభ్యత్వాల నమోదు

(మొదటి పేజి (తరువాయి)

పార్టీని ప్రభుత్వంతో అనుసంధానం చేసి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళతామని చెప్పారు. త్వరలో సాగునీటి సంఘాలు, సహకార సంఘాల ఎన్నికలు ఉన్నాయని... ఈ ఎన్నికల్లోనూ కూటమి అభ్యర్థులే గెలిచేలా కృషి చేయాలని చంద్రబాబు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. భవిష్యత్తులో కార్యకర్తలను ఆర్థికంగానూ, రాజకీయంగానూ పైకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. గడచిన ఐదేళ్లలో పార్టీ క్యాడర్ బీమా, ఆరోగ్యం, విద్య కోసం రూ.140 కోట్ల మేర సాయం అందించామని వెల్లడించారు. రాష్ట్రంలో రోడ్ల మరమ్మతులకు రూ.1,400 కోట్లు మంజూరు చేశామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. సంక్రాంతి నాటికి రోడ్లపై గుంతలు లేకుండా చూస్తామని చెప్పారు. యువతకు ఉద్యోగ కల్పనే లక్ష్యంగా ముందుకెళుతున్నామని వివరించారు. మనం చేసే రాజకీయం కేవలం ప్రజల కోసమేనని స్పష్టం చేశారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని తప్పులు చేసేవారికి చట్టపరంగా శిక్ష పడేలా చేస్తామని అన్నారు. గత ఐదేళ్లు విచ్చలవిడిగా ఎక్కడిక్కడ భూ సమస్యలు సృష్టించారని చంద్రబాబు ఆరోపించారు. త్వరలోనే రెవెన్యూ సదస్సులు నిర్వహించి పరిష్కరిస్తామని చెప్పారు.

## ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ సింగిల్ విండోకు కస్టోడియన్ గా ఉంటుంది

అమరావతి, నవంబర్ 27

ఎర్రచందనం అమ్మకాలు, ఎగుమతుల ప్రక్రియను సింగల్ విండో విధానానికి మార్చాలని, దీని ద్వారా అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించే 'ఈవేలం'లో మెరుగైన ఫలితాలు వస్తాయని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి శ్రీ భూపేంద్ర యాదవ్‌కు తెలియచేశారు. దేశ రాజధాని ఢిల్లీలో పర్యటిస్తున్న పవన్ కళ్యాణ్ బుధవారం ఉదయం భూపేంద్ర యాదవ్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎర్రచందనం రక్షణ, స్మగ్లింగ్ నిరోధం, దుంగల అమ్మకం విషయంలో అనుసరిస్తున్న విధానాల మీద కేంద్ర మంత్రితో చర్చించారు.బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా ఇటీవల ప్రతిపాదించిన ప్రకారం ఎర్రచందనం అమ్మకం, ఈ విధానానికి ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ కస్టోడియన్ గా వ్యవహరిస్తుందని ఈ ప్రతిపాదనను కేంద్రం పరిశీలించాలని పవన్ కోరారు. ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ ఆధ్వర్యంలో ఎర్రచందనం గ్రేడింగ్, వేలం, ఎగుమతి సాగిస్తుంది. తద్వారా ఈ-వేలం ద్వారా రెవెన్యూ పెరుగుతుందన్నారు.ఎర్రచందనం అరుదైన వృక్ష సంపద అని ఆంధ్ర ప్రదేశ్ అటవీ ప్రాంతంలోనే పెరుగుతుంది. ఈ క్రమంలో కేంద్రం నిబంధనలను సవరించి ఆంధ్రప్రదేశ్ వెలుపల పట్టుబడిన ఎర్రచందనం సైతం సింగిల్ విండో వేలంలో భాగంగా కస్టోడియన్‌గా ఉండే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికే దక్కేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. దీనివల్ల ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం పట్టుబడిన ఎర్రచందనం అమ్ముకోవడానికి కుదరదని అమ్మకాలు, ఎగుమతులు ఒకే విధానం ద్వారా కొనసాగుతాయని చెప్పారు.

# రిజర్వేషన్ ప్రయోజనాలను పొందేందుకు మత మార్పిడి

న్యూఢిల్లీ, నవంబర్ 27

మత మార్పిళ్లపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. మతంపై విశ్వాసం లేకుండా కేవలం రిజర్వేషన్ ప్రయోజనాలను పొందేందుకు మత మార్పిడికి పాల్పడడం రాజ్యాంగాన్ని మోసం చేయడమే అవుతుందని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. క్రైస్తవ మతానికి చెందిన ఓ మహిళకు షెడ్యూల్డ్ కుల ధ్రువీకరణ పత్రాన్ని నిరాకరిస్తూ మద్రాస్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. కేవలం రిజర్వేషన్ ప్రయోజనాల కోసం నమ్మకం లేకపోయినా మతం మార్చుకోవడాన్ని సుప్రీం కోర్టు అనుమతించదని జస్టిస్ పంకజ్ మిథాల్, జస్టిస్ ఆర్ మహదేవన్ బెంచ్? పేర్కొంది. ఇలా చేయడం కోటా విధానం ప్రాథమిక, సామాజిక లక్ష్యాలను బలహీన పరిచినట్లే అవుతుందని తెలిపింది. అలా చేయడం బలహీన వర్గాల కోసం ఉద్దేశించిన రిజర్వేషన్ల విధానాల స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని, అది రాజ్యాంగాన్ని మోసం చేయడమే అవుతుందని అభిప్రాయపడింది.

హిందూ తండ్రికి, క్రైస్తవ తల్లికి పుట్టిన సెల్వరాణి అనే ఓ మహిళ క్రైస్తవురాలిగా బాప్టిజం తీసుకుంది. ఆ తర్వాత తాను హిందువుగా ప్రకటించుకుంది. 2015లో పుదుచ్చేరిలోని అప్పర్? డివిజన్ కర్క్ పోస్ట్?కు దరఖాస్తు చేసుకు నేందుకు ఎస్?సీ సర్టిఫికెట్? ఇవ్వాలని హైకోర్టును ఆశ్రయిం చింది. తాను హిందూ మతాన్ని ఆచరిస్తు న్నానని, అందుకే ఎస్?సీ సర్టిఫికెట్ కావాలని కోరింది. విచారణ చేపట్టిన హైకోర్టు కుల ధ్రువీకరణ పత్రం ఇచ్చేందుకు నిరాకరించి. దీనిపై సుప్రీం కోర్టులో సవాల్ చేయగా హైకోర్టును తీర్పును సమర్థించింది. పిటిషనర్? క్రైస్తవ మతాన్ని ఆచరిస్తూనే ఉన్నారని, ఆమె తిరిగి హిందూ మతంలోకి మారినట్లు ఎటువంటి ఆధారాలు లేవని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. పిటిషనర్ తండ్రి షెడ్యూల్డ్ కులానికి చెందిన వ్యక్తి అయిన తర్వాత క్రిస్టియన్?గా మతం మార్చినట్లు డాక్యుమెంటరీ ఆధారాల ద్వారా స్పష్టమైనట్లు న్యాయస్థానం తెలిపింది. పిటిషన్?రకు వ్యతిరేకంగానే సాక్ష్యాలు ఉన్నాయని, కేవలం రిజర్వేషన్? ప్రయోజనాల కోసమే మత మార్పిడి చేసుకున్నట్లుగా అర్థమవుతుందని పేర్కొంది.

## నాది బీజేపీ డీఎన్ఏ..

హైదరాబాద్, నవంబర్ 27: తెలంగాణలో ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం సాధించింది ఏమీ లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. బెదిరింపులు, తిట్ల పురాణాలు తప్ప ఏమీ సాధించలేదని అన్నారు. సమస్యలపై మాట్లాడితే నీ డీఎన్ఏ ఏమిటని మాట్లాడుతున్నారని... తన డీఎన్ఏ భారతీయ జనతా పార్టీ అని చెప్పారు. మిగిలిన వారి మాదిరి 10 పార్టీలు మారిన డీఎన్ఏ తనది కాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను డిసెంబర్ 1 నుంచి 5 వరకు ప్రజలకు వివరిస్తామని తెలిపారు. రాజకీయ పార్టీల ఆరోప ణలు, ప్రత్యారోపణలతో రాష్ట్రం నష్టపోతుందని చెపా రు. రాష్ట్రంలో రాజకీయ వ్యవస్థ భ్రష్టుప డుతోందని... కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒకటేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా నిర్మాణా త్మక పాలనపై దృష్టి సారించాలని హితవు పలికారు.

## ఇజ్రాయెల్-హెజ్‌బొల్లా మధ్య కాల్పులపై కీలకమైన పరిణామం



న్యూఢిల్లీ, నవంబర్ 27: ఇజ్రాయెల్-హెజ్‌బొల్లా మధ్య కాల్పుల విషయంలో కీలకమైన పరిణామం చోటు చేసుకుంది. ఇజ్రాయెల్ ప్రభుత్వం హెజ్‌బొల్లాతో కాల్పుల విరమణపై అంగీకారం కుదుర్చుకున్నట్లు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ వెల్లడించారు. ఈ విషయాన్ని ఆయన ఎక్స్ వేదికగా చేసిన పోస్ట్‌లో ప్రకటించారు. 'ఇదొక శుభవార్త. నేను ఇజ్రాయెల్, లెబనాన్ నాయకులతో మాట్లాడాను. టెల్అవీవ్-హెజ్‌బొల్లాల మధ్య ఉత్కంఠభరిత పరిస్థితులకు ముగింపు చేకూర్చేందుకు అమెరికా చేసిన ప్రయత్నాలను వారు సమర్థించారు. ఇది ఒక మంచి అడుగు" అని బైడెన్ తెలిపారు.ఇక ఈ పరిణామంపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కూడా స్పందిస్తూ, ఈ ఒప్పందం ఎంతకాలం అమలులో ఉంటుందనేది లెబనాన్ వైఖరిపై ఆధారపడి ఉంటుందని అన్నారు.

## గంజాయి విక్రయిస్తే సంక్షేమ పథకాలు కట్

అమరావతి, నవంబర్ 27

గంజాయి విక్రయాలకు చెక్ పెట్టేందుకు ఏపీ సర్కార్ సంచలన నిర్ణయం తీసుకుంది. గంజాయి అమ్మే వారి కుటుంబాలకు సంక్షేమ పథకాలు నిలిపివేయాలని నిర్ణయించింది. నార్కోటిక్స్ నియంత్రణపై కేబినెట్ సబ్ కమిటీ భేటీ బుధవారం భేటీ అయ్యింది. ఈ భేటీలో మంత్రి లోకేశ్ కీలక నిర్ణయాన్ని ప్రకటించారు. అలాగే యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ కు ఈగల్ అని పేరు పెట్టినట్లు తెలిపారు. పాఠశాలలు, కాలేజీలు, సచివాలయాల పరిధిలో 10 మందితో ఈగల్ కమిటీలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈగల్ కమిటీల్లో మహిళా సంఘాలు, ఆశా వర్కర్లలను భాగస్వామ్యం చేయాలని సూచించారు.అమరావతి సచివాలయంలో గంజాయి, డ్రగ్స్ నియంత్రణపై హోంమంత్రి వంగలపూడి అనిత అధ్యక్షతన బుధవారం ఏపీ కేబినెట్ సబ్ కమిటీ సమావేశం జరిగింది. యాంటీ నార్కోటిక్ టాస్క్ ఫోర్స్ పేరును 'ఈగల్'గా మార్చడంపై ఈ సమావేశంలో చర్చ జరిగింది. టాస్క్ ఫోర్స్ విధివిధానాలతో పాటు కీలక నిర్ణయాల దిశగా సబ్ కమిటీ సమాలోచనలు జరిపింది. గంజాయి, డ్రగ్స్ నియంత్రణపై జరిగిన మంత్రుల కమిటీ భేటీలో మంత్రి నారా లోకేశ్, వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, మంత్రులు సంధ్యారాణి, కొల్లు రవీంద్ర పాల్గొన్నారు.

## ఇస్రో శుక్రయాన్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్

(మొదటి పేజి (తరువాయి)

కేంద్రం ఆమోదం తెలిపిందని ఇస్రో డైరెక్టర్ నీలేశ్ దేశాయ్ తెలిపారు. సింథటిక్ ఎపర్చర్ రాడార్, అల్ట్రావైలెట్ ఇమేజింగ్ సిస్టమ్ తదితర అత్యాధునిక టెక్నాలజీతో కూడిన పరికరాలతో శుక్రుడి వాతావరణంపై పరిశోధన జరుపనున్నది. దట్టమైన కార్బన్‌డయాక్సైడ్, సల్ఫ్యూరిక్ ఆమ్లం, క్రియాశీల అగ్నిపర్వతాలను గుర్తించడంతో పాటు గ్రహం భౌగోళిక కార్యకలాపాలను అంచనా వేయడం మిషన్ ముఖ్య లక్ష్యాల్లో ఒకటి. చంద్రయాన్-3 విజయం తర్వాత.. జపాన్‌తో కలిసి చంద్రయాన్-4 ఇస్రో చేపట్టనున్నది. ఈ ప్రాజెక్టులో చంద్రుడిపై మట్టి, రాతి నమూనాలను సేకరించి తిరిగి భూమిపైకి చేరుకునేలా ప్రయోగం చేపట్టబోతున్నది. ఈ మిషన్‌కు కేంద్రం ఆమోదం తెలిపితే.. 2030 నాటికి మిషన్‌ను నిర్వహించగలుగనున్నట్లు నీలేశ్ దేశాయ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మిషన్ శాస్త్రీయ ప్రాముఖ్యతను వివరించారు. మార్స్ ఆర్బిటర్ మిషన్ (మంగళ్‌యాన్) సాధించిన విజయాల ఆధారంగా ఇస్రో మార్స్ ప్రోగ్రామ్‌ను సైతం విస్తరిస్తున్నది. రాబోయే దశలో రెడ్ ప్లానెట్ చుట్టూ పరిభ్రమించడంతో పాటు ఉపరితలంపై ల్యాండింగ్‌కు ప్రయత్నించనున్నట్లు పేర్కొన్నారు. మార్స్ మిషన్‌లో ఓ ఉపగ్రహాన్ని అంగారకుడి కక్ష్యలో ఉంచడంతో పాటు ఉపరితలంపై ల్యాండింగ్‌కు ప్రయత్నాలు చేస్తామన్నారు. ఆ గ్రహంపై మరింత లోతుగా అధ్యయనం చేస్తామన్నారు. అలాగే, గగన్‌యాన్‌లో కీలకమైన మైలురాయిని చేరుకునేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. తొలిసారిగా గగన్‌యాన్ ప్రాజెక్టులో భాగంగా ఆస్ట్రోనాట్స్‌ని అంతరిక్షంలోకి తీసుకువెళ్లనున్నది. రాబోయే రెండేళ్లలో మిషన్ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఇన్‌శాట్-4ని భాగంగా వాతావరణ, సముద్రంపై పరిశోధనలను మెరుగుపరిచేందుకు కొత్త సెన్సార్లతు ఉపగ్రహాలను సిద్ధం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇన్‌శాట్-4 సిరీస్‌లో భాగంగా ప్రయోగించనున్న కొత్త సెన్సార్లు, ఉపగ్రహాలపై చర్చలు జరుపుతున్నామన్నారు. ఇక తొలిసారిగా అంతరిక్ష కేంద్రం ఏర్పాటుకు సంబంధించిన ప్రణాళికలకు సైతం కేంద్రం ఆమోదం తెలిపింది. ఇది ఐఎస్ఎస్ కంటే చిన్నగా ఉంటుంది. ఇస్రో స్పేస్ సెంటర్‌లో ఐదు మాడ్యూల్స్ ఉంటాయి. తొలి మాడ్యూల్ 2028లో ప్రారంభించనున్నారు. పూర్తి స్టేషన్ నిర్మాణం 2035 నాటికి అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుందని ఆయన వివరించారు.



## బాల్య వివాహాలకు ముగింపు పలుకుదాం -బాలల హక్కులను కాపాడుదాం



కనిగిరి : అస్త్రం న్యూస్బాల్య వివాహాల రహిత భారతదేశం నిర్మాణం కొరకు కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన "బాల్ వివహ్ విముక్త్ భరత్" కార్యక్రమాన్ని బుధవారం ఆన్ లైన్ లో ప్రజలు అందరూ వీక్షించారు.అనంతరం కనిగిరి మండల బంగారు బాల్యం కమిటి ఆధ్వర్యంలో కనిగిరి లోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ఎం ఎస్ ఆర్ బాలికల జూనియర్ కాలేజీ లో "బాల్ వివహ్ విముక్త్ భరత్"కార్యక్రమాన్ని నిర్వహించారు. బాల్య వివాహ రహిత భారతదేశం కోసం బాలికల తో పాటు ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్వచ్ఛంద సంస్థల ప్రతిని ధులు బాల్యవాహాలకు ముగింపు పలుకుదాం అని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్, కనిగిరి మండల అభివృద్ధి అధికారి హనుమంతరావు మాట్లాడుతూ ఏం కావాలి రహిత ప్రకాశం కొరకు జిల్లా కలెక్టర్ తమీ మనచార్య గారు బంగారు బాల్యం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ఈ కార్యక్రమాన్ని అందరూ సహకరించి విజయవంతం చేసి బాలలందరికి బంగారు భవిష్యత్తు అందిద్దామని తెలిపారు. సిడిపిఓ సరోజినీ మాట్లాడుతూ బాల్యవాహ వలన బాలికలకు శారీరకంగా మానసికంగా జరిగే నష్టాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి,ఎం ఎస్ ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి,కనిగిరి మండల సేవాధికార సంస్థ పారా లీగల్ వాలంటీర్లు,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, జి ఎస్ అండ్ జి డి కె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్,సార్డ్స్ సంస్థ కమ్యూనిటీ సోషల్ వర్కర్ సలోమి,ఐ సి డి ఎస్ సూపర్వైజర్లు, ఉపాధ్యాయులు ఆధ్యాపకులు, తల్లిదండ్రులుతదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా దుర్వినియోగం , సైబర్ నేరాల పై అవగాహనా సదస్సు





రాజవొమ్మంగి నవంబర్ 27 అస్త్రం న్యూస్ అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర విభాగం ఆధ్వర్యంలో సోషల్ మీడియా దుర్వినియోగం మరియు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కె రత్నమాణిక్యం తెలియజేసారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక అడ్వకేట్లు దర్మాల లక్ష్మీనారాయణ,మడివి రవితేజ విచ్చేసి తమ అమూల్యమైన సూచనలు, సలహాలు అందించారు. అడ్వకెట్ డి. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సోషల్ మీడియాను ఉపయ్షోగించేటప్పుడు తగిన జాగ్రత్తలతో వ్యవహరించాలని, విద్యార్థులు క్రమశిక్షణతో విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తు అనవసర విషయాల్లో జోక్యం చేసుకోకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. సైబర్ నేరాలకు పాల్పడిన వారిపై ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం- 2000 ప్రకారం నేరస్తులకు ఎలాంటి శిక్షలు ఉంటాయి అనే అంశంపై వివరించారు.మరొక అడ్వకెట్ మడివి రవితేజ మాట్లాడుతూ ప్రస్తుత ప్రపంచంలో యువత సోషల్ మీడియా భ్రమలో పడి తమ విలువైన జీవితాలను చేజేతులా నాశనం చేసుకుంటున్నారు ,కావున విద్యార్థులు బాధ్యతాయుతంగా ప్రవర్తించి తమ జ్ఞానాన్ని మంచి భవిష్యత్తు కోసం ఉపయోగించుకోవాలన్నారు.ఇతరులను భాదించే విధంగా సోషల్ మీడియాలో పోస్టు పెట్టి అనవసరంగా శిక్షకు గురి కావద్దన్నారు. సైబర్ క్రైమ్ వలన చాలామంది ఆర్థికంగా నష్టపోతున్నారని కావున తగు జాగ్రత్త వహించాలన్నారు. సైబర్ క్రైమ్, సోషల్ మీడియాకు సంబందించి ఏవైనా సమస్యలు ఎదురైనప్పుడు ధైర్యంగా వాటిని ఎదుర్కొని నిలబడాలని, ఎటువంటి అగాయిత్యాలకు పాల్పడవద్దన్నారు. ఏదైనా సమస్య వచ్చినపుడు తమను సంప్రదించినట్లయితే తగిన సూచనలు, సలహాలు ఇచ్చి తమవంతు కృషి చేస్తామన్నారు. సైబర్ నేరాల బారిన పడితే 1930 నెంబర్ కు కాల్ చేసి పిర్యాదు చెయ్యవచ్చన్నారు. అనంతరం అతిథులు లక్ష్మీనారాయణ, రవితేజలను సన్మానించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ముల్లి శేఖర్,అధ్యాపకులు జి. వెంకట్రావు, ఆర్.సిహెచ్ నాగేశ్వరరావు,కె. శకుంతల, జి. హారతి, కె. శైలజ, కె. శ్రీదేవి, కె. శ్రీలక్ష్మి, జి.సాయికుమార్, ఎన్. రమేష్,బి. శ్రీనివాసరావు, పి. సుభద్ర, ఎస్.మూర్తి, వి. శీనయ్య, సంగం నాయుడు తదితర అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐ ఆర్ డి ఏ విధానాలు ఎల్ఐసి మనుగడకు గొడ్డలి పెట్టు

**- ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఈసీ మెంబర్ కె.వి.రమణ.**




దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి : భీమా రంగంలో అక్టోబర్ 30న ఐ ఆర్ డి ఏ తీసుకువచ్చిన నూతన విధానాలు ఎల్ఐసి మనుగడకు గొడ్డలి పెట్టు అని ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఈసీ మెంబర్ కె.వి రమణ అన్నారు. ఆర్థిక రంగంలో అగ్రస్థానంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాను నిర్వీర్యం చేసి, కార్పొరేట్ సంస్థలకు మేలు చేసే విధంగా కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఐ ఆర్ డి ఏ వ్యవహరిస్తుందని అన్నారు. ఇప్పటికైనా మేలుకొనకపోతే బిఎస్ఎన్ఎల్, స్టీల్ ప్లాంట్ల పరిస్థితి ఎల్ఐసి కి ఎదురయ్యే అవకాశం ఉందని అన్నారు. భారతదేశంలో ప్రజలకు కనీస జీవిత కాలం పెరుగుతున్నందున పాలసీ తీసుకునే వయసు పంచాల్సింది పోయి ఆ వయసును 55 సంవత్సరముల నుండి 50 సంవత్సరాలకు తగ్గించిన నిర్ణయం పై పునరాలోచన చేయాలని డిమాండ్ చేశారు. పాలసీదారుల కడుతున్న ప్రీమియంపై జిఎస్టి విధించడం అత్యంత దుర్మార్గమని ఇటువంటి నిర్ణయాలు వలన ఎల్ఐసి నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు. అందువలన ఏ వై ఆధ్వర్యంలో భారతదేశమంతటా డివిజన్ ఆఫీసుల ముందు ధర్నాలు చేస్తున్నామని, కోటి సంతకాలతో సేకరణ చేసి, ఫిబ్రవరి 11న చలో పార్లమెంటు ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని ఈ కార్యక్రమానికి దేశం నలుమూలల నుండి ఎల్ఐసి ఏజెంట్లు హాజరవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ శ్రీరామ్మూర్తి, ఏజెంట్లు పాల్గొన్నారు.

## డుంబ్రిగూడ వికలాంగులకు క్రీడా పోటీలు



డుంబ్రిగూడ :అస్త్రం న్యూస్

డుంబ్రిగూడ భవిత సెంటర్ లొ ఎంఈఓ శెట్టి సుందర్రావు ఆధ్వర్యంలో చదరంగం మరియు క్యారం బోర్డ్ వంటి వివిధ ఆటల పోటీలు నిర్వహించారు. ఎంఈఓ ఎస్ సుందర్ రావు మాట్లాడుతూ.... వచ్చేనెల మూడో తేదీన వికలాంగుల దినోత్సవం సందర్భంగా ఈ పోటీలు నిర్వహించామని ఈ పోటీలలో గెలిచిన చిన్నారులకు అదేరోజు బహుమతుల ప్రధానం అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్య అధికారి శెట్టి సుందర్రావు తో పాటు మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు

## శిథిలావ్యవస్థ కు చేరుకున్న ఎల్.పనసపుట్టు ప్రాథమిక పాఠశాల



డుంబ్రిగూడ:-అస్త్రం న్యూస్ డుంబ్రి గూడ మండలంలోని ఎల్.పనసపుట్టు గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాల భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. ఆ భవనంలోనే బిక్కు బిక్కు మంటూ సుమారు 22 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. దీంతో ఏ క్షణంలో ఏం జరుగుతుందోనని విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారు.తక్షణమే అధికారులు స్పందించి శిథిలా వస్థవలో ఉన్న పాఠశాలకు మరమ్మత్తులు చేపట్టాలని వారు కోరుతున్నారు.

## నగరంపాలెంలో అగ్ని ప్రమాదం : పూరిల్లు దగ్ధం



దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి : మండలంలోని వాలాబు గిరిజన పంచాయతీ నగరం పాలెంలో బుధవారం ఉదయం అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో తామర్ల కొండబాబుకు చెందిన పూరిల్లు ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతి అయ్యింది. ఈ ప్రమాదంలో 2 లక్షల ఆస్తి నష్టం జరిగింది. ఈ ప్రమాదంలో సర్వస్వం కోల్పోయి ఆ కుటుంబం కట్టు బట్టలతో రోడ్డున పడ్డారు. వివరాలు ఇలా ఉన్నాయి. కొండబాబు ఇంటి నుంచి కూలి పనికి వెళ్లిన తర్వాత తన భార్య దేవుడమ్మ ఇంటి వద్దనే ఇంట్లో పని చేస్తుండగా అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. ఒక్కసారిగా పెద్ద కేకలు వేసి ఏడుస్తూ ఉండడంతో గ్రామంలో ఉన్నవాళ్లు చూసి మంటలు అదుపు చేయటానికి ప్రయత్నించారు. అయినా ఇంటిలో ఉన్న బట్టలు 5 వేలు రూపాయలు నగదు, కట్ట మినుములు, వంట సామాన్లు కాలి బూడిదయ్యాయి. సమాచారం తెలుసుకున్న సర్పంచ్ పోడెల వెంకటలక్ష్మి, బుజ్జి, సీపీఎం మండల కార్యదర్శి బి. టి దొర సంఘటన స్థలానికి చేరుకొని బాధితులను పరామర్శించి, ప్రభుత్వం నుంచి వచ్చే నష్ట పరిహారాన్ని త్వరగా వచ్చేటట్లు చూస్తామని తెలిపారు. వీఆర్వో ఎం. ఈశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి గోపీనాథ్, సంఘటన స్థలానికి చేరుకొని ఆస్తి నష్టాన్ని అంచనా వేసి తహసీల్దార్ లక్ష్మీదేవికి, రిపోర్ట్ అందజేశామని వారు తెలిపారు.

## కంభం పట్టణంలో ఈరోజు ఓటరు నమోదు కార్యక్రమం



కంభం అస్త్రం న్యూస్:కంభం పట్టణంలో ఈరోజు ఓటరు నమోదు కార్యక్రమం స్పెషల్ డ్రైవ్ లో భాగంగా 54 పోలింగ్ కేంద్రం వద్ద కొత్త ఓటర్లు నమోదు చేసుకోవచ్చని అలాగే ఏవైనా డోర్ నెంబర్లు తప్పు ఉంటే ఒక పోలింగ్ కేంద్రం నుంచి మరొక పోలింగ్ కేంద్రానికి ఓటర్లు మార్చుకునే అవకాశం ఉందని ఫోటో మరియు పేర్లు తప్పు ఉన్న మార్చుకోవచ్చని ఈ కార్యక్రమం నేడు రేపు జరుగుతుందని తెలుగుదేశం పార్టీ ఒంగోలు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి, వార్డు మెంబర్ అత్తార్ షేక్ హుస్సేన్ (దాదా) తెలిపారు ప్రతి ఒక్క ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు 54వ బి ఎల్ ఓ షేక్ కరీముల్లా పోలింగ్ కేంద్రాల సూపర్వైజర్ మున్వర్ అలీ, తెలుగుదేశం పార్టీ నాయకుడు నాయబ్ తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ హాస్టల్ వార్డెన్ రంగ సాయి సార్ కు ఘనంగా సన్మానం.



కంభం అస్త్రం న్యూస్

ప్రకాశం జిల్లా. కంభం మండలం. ఎస్ ఆర్ ఆర్ హెచ్ ఎస్ 1982 బ్యాచ్ పూర్వ విద్యార్థుల కలయిక లో భాగంగా రంగరాజు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సోషల్ మాస్టర్ గా విద్య భోధనలు చేసిన ప్రస్తుత రిటైర్డు హాస్టల్ వార్డెన్ రంగసాయి సార్ ను బుధవారం ఉదయం 11 గంటలకు స్థానిక కందులాపురం సెంటర్ లోని నెహ్రూ నగర్ 3 వ లైన్ లోని రంగ సాయి సార్ కుమార్తె స్వ గృహం లో కలిసి పూలమాలలతో స్వీట్ దుషల్వా తో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో 1982 బ్యాచ్ ఎస్ ఎస్ సి పూర్వ విద్యార్థులు ఒంగోలు నుండి విచ్చేసిన సీనియర్ జర్నలిస్ట్ ఎస్ ఎం బాషా షేక్.సుభాని సి హె కృష్ణుడు ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గున్నారు.

## టి.టి.డి. గోవిందగిరి శ్రీవారి హుండీ 10నెలలు ఆదాయం 8,04,500/



రంపచోడవరం, దేవీపట్నం, అస్త్రం. న్యూస్:

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం

ఐ.పోలవరం గోవిందగిరి పై తిరుమలతిరుపతి దేవస్థానం వారు నిర్మించి నిర్వహిస్తున్న శ్రీవేంకటేశ్వరస్వామి వారి దివ్య క్షేత్రంలో(హుండి లెక్కింపు పరకామణిసేవ తిరుమల తిరుపతి విజిలెన్స్ డిపార్ట్మెంట్ జిమేధారు చిన్నశ్రీనివాసులు పర్యవేక్షణలో ఆలయ అధికారులు నారాయణరాజు, శివరామ్ఆధ్వర్యంలో జరిగింది. స్థానిక శ్రీవారిసేవకబృందం కో-ఆర్డినేటర్ నల్లమిల్లివేంకటరామారెడ్డి బృందం,ఆలయసిబ్బంది, పాల్గొన్నారు.

ఆలయంలో అర్చక స్వాములు బ్రహ్మశ్రీ దీవిపార్థశ్రీనివాస్, బ్రహ్మశ్రీ గోవర్ధనంశ్రీమణికంఠాచార్యులు, వేదపండితులు సాయిరాంశర్మ ఘనపాఠి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జనవరి నెల తరువాత తిరిగి ఇప్పుడు హుండి లెక్కించడం జరిగిందని పది నెలలకు హుండి ఆదాయం 8,04,500/- ఎనిమిది లక్షల నాలుగు వేల ఐదు వందలు రూపాయలు వచ్చిందని తిరుమల హుండి అక్కౌంట్ కి ఉన్నతాదికారుల సమక్షంలోబ్యాంకు లో జమచేశామని తెలియ చేసారు. సిరిగిందలపాడు బ్రాంచి యూనిన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిబ్బంది వినోద్ సహకారం అందించారు. సేవకులకు ,బ్యాంక్ వారికి కృజ్ఞతలు చెప్పారు.

## ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించండి బహుమతులు పొందండి.

డి ఎం సయానా బేగం





కనిగిరి : అస్త్రం న్యూస్

కనిగిరి డిపో పరిధిలోని పామూరు మరియు సి ఎస్ పురం రూట్ లలో ప్రయాణం చేసిన ప్రయాణికులకు ఏర్పాటు చేసిన లక్కీ డీప్ ను బుధవారం ప్రయాణికుల సమక్షంలో లక్కీ డీప్ తీయడం జరిగింది. ఈ లక్కీ డీప్ లో గెలుపొందిన ప్రయాణికులకు వారికి ఫోన్ చేసి ఈ గిఫ్ట్ ఇవ్వడం జరుగుతుందని డిపో మేనేజర్ సయానా బేగం తెలిపారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పామూరు మరియు సి ఎస్ పురం రూట్ బస్సులలో ప్రయాణం చేసిన ప్రయాణికులు టికెట్ వెనకవైపు మీ సెల్ నెంబరు అడ్రస్ వ్రాసి బస్సులో అమర్చిన గిఫ్ట్ బాక్స్ లో వేసినట్లయితే ప్రతి 15 రోజులకు ఒకసారి కనిగిరి డిపోలో లక్కీ టిప్ తీయబడుతుందని తెలిపారు. ఈ లక్కీ డీప్ లో గొలుపొందిన వారికి ఆకర్షణ ఏమైనా బహుమతి సిఎంఆర్ జ్యువలరీ ఒంగోలు వారిచే అందించబడుతుందని తెలిపారు. కావున ఈ చక్కటి సదవకాశాన్ని ఉపయోగించుకొని ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేయవలసిందిగా కోరారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజరు ఎ వి రమణమ్మ, ఎ డి సి లు, డ్రైవర్లు కండక్టర్లు ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

### విద్యుత్ వినియోగదారులు

## పరిష్కార వేదిక



రాజవొమ్మంగి నవంబర్ 27 అస్త్రం న్యూస్ అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ ఆధ్వర్యంలో నవంబరు 28 వ తారీఖున రంపచోడవరం రూరల్ సబ్ డివిజన్ పరిధిలో గల అడ్డతీగల విద్యుత్ కార్యాలయములో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహించబడును. కావున విద్యుత్ వినియోగదారులందరూ ఈ అవకాశమును వినియోగించుకుని తమ సమస్యలకు పరిష్కారము పొందవలసినదిగా కోరడమైనది. ఈ సమావేశమునకు (సి.జి.ఆర్.ఎఫ్) చైర్ పర్సన్ డా. బి. సత్యనారాయణ , సాంకేతిక సభ్యులు శ్రీ ఎస్ . మసిల మణి మరియు ఆర్థిక సభ్యులు శ్రీ షేక్ బాబర్ టి. గాబ్రియేల్,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తెలిపారు

# రూ. 336 కోట్లతో మరమత్తు పనులకు ప్రతిపాదనలు





- పాత గేట్లు స్థానంలో కొత్త గేట్లు ఏర్పాటు
- వరద నీటిని విడుదల చేసే సామర్థ్యాన్ని పెంచే చర్యలు
- రైవాడ జలాశయాన్ని సందర్శించిన సిడబ్ల్యుసి బృందం
- బృంద సభ్యులతో సమీక్ష జరిపిన ఎమ్మెల్యే బండారు



దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి : బలహీనపడుతున్న రైవాడ జలాశయాన్ని పటిష్టపరిచేందుకు డ్రిప్ స్కీమ్ ద్వారా 336 కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. రైవాడ జలాశయాన్ని సందర్శించడానికి వచ్చిన సిడబ్ల్యుసి బృంద సభ్యులు, ఇరిగేషన్ అధికారులతో బుధవారం ఆయన రైవాడ అతిథి గృహంలో సమీక్ష జరిపారు. అనంతరం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పోలవరం నీరు రాగానే విశాఖపట్నంకు రైవాడ నీరు నిలుపుదల చేస్తామని తెలిపారు. రైవాడ నీటిని పుష్కలంగా సాగునీటికి అందిస్తామన్నారు. అనంతరం ఈ బృందం రైవాడ రెగ్యులేటింగ్ గేట్లు, కుడి, ఎడమ కాలువల పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించి, వివరాలు సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. జలాశయాన్ని అన్ని విధాల మెరుగుపరిచేందుకు చర్యలు చేపడతామన్నారు. ప్రపంచ బ్యాంకు నిధులు నుంచి రూ.336 కోట్ల రూపాయలతో డ్రిప్ స్కీమ్ ద్వారా పనులు జరిపేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేసిన నేపథ్యంలో సిడబ్ల్యుసి సభ్యులు మెకానికల్ ఇంజనీరింగ్ కన్సల్టన్స్ అఖిలేష్, హనీ, జలాశయాన్ని సందర్శించి, ప్రస్తుతం 10 రెగ్యులేటర్ గేట్లు ఉండగా వాటిని 11 గేట్లుగా మార్చనున్నారు. ప్రస్తుతం జలాశయ గేట్లు సామర్థ్యం 67 వేల క్యూసెక్కులు కాగా,

భవిష్యత్తులో 1 లక్ష 67 వేల క్యూసెక్కుల వరద నీరు బయటకు విడుదల విధంగా పనులు చేపట్టనున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి రైవాడ పరిస్థితిపై ప్రస్తవించడంతో రైవాడ మరమత్తు పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో సిడబ్ల్యుసి మెకానికల్ ఎక్స్పర్ట్ అఖిలేశ్ (హర్యానా), సివిల్ ఎక్స్పర్ట్ హనీ (ఈజీప్ట్), ఈఈ ఏ. త్రినాథరావు, ఎస్ఈ ఎస్. సుగుణాకరరావు, డి.ఈ ఆర్ సత్యం నాయుడు, మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు చిటిమరెడ్డి సూర్యనారాయణ, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు,సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, ఎంపీటీసీ మొల్లి కృష్ణమూర్తి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# రైతులు లాభసాటి పంటలు వేసుకోవాలి

- ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి
- త్వరలో దేవరాపల్లిలో కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు
- రైతులకు విత్తనాలు పంపిణీ





దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి : ప్రతి రైతు లాభసాటి పంటలు వేసుకుంటే ఆర్థికంగా బలపడతారని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి రైతులను కోరారు. స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద బుధవారం రైతులకు ప్రభుత్వం నుంచి వచ్చిన వేరుశెనగ విత్తనాలు పంపిణీ కార్యక్రమం ఎంపీపీ చింతల బుల్లి లక్ష్మి అధ్యక్షతన రైతులకు పంపిణీ చేశారు. అనంతరం రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులంతా లాభసాటి పంటలు వేసుకుంటే మంచి ఫలితాలు పొందుతారన్నారు. వీటితో పాటు అధికంగా కూరగాయలు పంటలు వేసుకోవాలని సూచించారు. త్వరలో మండలంలోని కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేస్తానని హామి ఇచ్చారు. రెండేళ్లలో పోలవరం పూర్తవుతుందని రైవాడ నీటిని పూర్తి స్థాయిలో రైతులకు అంకితం చేయడం జరుగుతుందన్నారు. త్వరలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తామని, ధాన్యం వేసిన వారం రోజుల్లోగా వారి ఖాతాల్లో సొమ్ము జమ చేస్తామని అన్నారు. మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ఆలోచించే వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు. రైతుకు మేలు జరగాలి, క్షేమంగా ఉండాలి అనే భావనతో టిడిపి ప్రభుత్వం చూస్తుందని అన్నారు.

వ్యవసాయ శాఖ అధికారి ఎల్.వై కాంతమ్మ మాట్లాడుతూ 46 క్వింటాలు వేరుశనగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, 30 కేజీలు బస్తా పూర్తి ధర రూ. 2, 880 కాగా ప్రభుత్వ రాయితీ రూ.1152, పోను రైతు రూ. 1728 రూపాయలు చెల్లించాలని తెలిపారు. వీటితో పాటు మినుములు 8. 5 క్వింటాలు వచ్చాయని, వీటికి 4 కేజీల బ్యాగ్ ప్రభుత్వ రాయితీ పోను, రూ. 398 చెల్లించాలన్నారు. పెసలు 2 క్వింటాలు వచ్చాయని, వీటితో పాటు రాగులు విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు సర్పంచులు సబ్బవరపు పెంటమ్మ, ఆదిరెడ్డి వరలక్ష్మి, టీడీపీ మండల అధ్యక్ష, కార్యదర్శులు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, సిహెచ్ సూర్యనారాయణ, తహసీల్దార్ పి. లక్ష్మీదేవి, ఎంపీటీసీ మొల్లి కృష్ణమూర్తి మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, రైతులు, అధికారులు పాల్గొన్నారు.

# బంగ్లాదేశ్‌లో ఇస్కాన్ నిషేధానికి పిటిషన్..

### హైకోర్టు ఆదేశాలపై ఉత్కంఠ

న్యూఢిల్లీ, నవంబర్ 27

బంగ్లాదేశ్‌లో ఇస్కాన్‌కు చెందిన చిన్మయ్ కృష్ణదాస్ ప్రభును బంగ్లాదేశ్ జెండాను అవమానపరిచారనే ఆరోపణలతో ఢాకా విమానాశ్రయంలో అరెస్టు చేయడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ ఘటనపై హిందువులు భారీ ఎత్తున నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇస్కాన్ సంస్థను నిషేధించాలని బంగ్లాదేశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలైనట్లు తెలుస్తోంది. ఇస్కాన్ కార్యకలాపాలపై బంగ్లాదేశ్ హైకోర్టు దృష్టి సారించగా, దేశంలో శాంతి భద్రతల పరిస్థితిపై గురువారం ఉదయానికి నివేదిక ఇవ్వాలని అటార్నీ జనరల్‌కు ఆదేశాలిచ్చింది. ఉద్రిక్తతలు పెరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలని పేర్కొంది. బంగ్లాదేశ్ మీడియా కథనాల ప్రకారం, చిన్మయ్ కృష్ణదాస్ గత నెలలో జరిగిన ఓ ర్యాలీలో పాల్గొని బంగ్లాదేశ్ జెండా పట్ల వివాదాస్పద వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపణలొచ్చాయి. ఈ నేపథ్యంలో ఆయనను ఢాకా విమానాశ్రయంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇక చిన్మయ్ అరెస్టును వ్యతిరేకిస్తూ హిందువులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. ఇప్పటికే మైనారిటీలపై దాడులు జరగుతున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకోవడంతో భారత ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. ఇస్కాన్ కార్యకలాపాలు, చిన్మయ్ కృష్ణదాస్‌పై ఆరోపణల నేపథ్యంలో, బంగ్లాదేశ్‌లో మత సామరస్యాన్ని కాపాడేందుకు ప్రయత్నించాలని మతపరమైన సంఘాలు కోరాయి.

## సీఎం పదవి దక్కకపోతే.. ప్లాన్ బీ అమలు

### ప్రయాత్నాలు ముమ్మరం చేసిన షిండే వర్గం



ముంబై, నవంబర్ 27

మహారాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రి ఎవరన్నది ఇంకా తేలలేదు. నాలుగు రోజులుగా ఈ అంశంపై తీవ్రంగా చర్చ నడుస్తోంది. గత శాసనసభ గడువు మంగళవారంతో ముగిసినప్పటికీ కొత్త ప్రభుత్వ ఏర్పాటుపై మహారాష్ట్రలో ఇంకా స్పష్టత రాలేదు. ముఖ్యమంత్రిగా ఎవరు బాధ్యతలు చేపట్టాలన్నదానిపై సందిగ్ధత కొనసాగుతోంది. ఓవైపు బీజేపీ అత్యధిక సీట్లు గెలుచుకున్న నేపథ్యంలో తమ నాయకుడు దేవేంద్ర ఫడ్నవీస్‌కు ముఖ్యమంత్రి పదవిని అప్పగించాలని ఆ పార్టీ నేతలు కోరుతున్నారు. మరోవైపు.. షిండే నాయకత్వంలోనే ఈ ఎన్నికల్లో తమ కూటమి గెలుపొందినందున ఏక్‌నాథ్ షిండేనే ముఖ్యమంత్రిగా కొనసాగించాలని శివసేన కార్యకర్తలు కోరుతున్నారు. ఈ నేపథ్యంలో ఆసక్తికర విషయం ఒకటి ఇప్పుడు వెలుగులోకి వచ్చింది. సీఎం పదవి దక్కని పక్షంలో షిండే వర్గం ప్లాబ్-బీని సిద్ధం చేసుకున్నట్లు తెలిసింది. ఏక్‌నాథ్ షిండేని ముఖ్యమంత్రిని చేయకపోతే.. హోంశాఖ ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేసినట్లు సమాచారం. మంగళవారం అర్ధరాత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌తో షిండే వర్గం నేతలు జరిపిన సమావేశంలో ఈ డిమాండ్‌ను ప్రస్తావించినట్లు తెలిసింది. ఈ మేరకు సంబంధిత వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. దీంతోపాటు మరికొన్ని వార్తలు కూడా ప్రచారంలో ఉన్నాయి. రెండు రోజుల క్రితం దేవేంద్ర ఫడ్నవీస్‌కు జాతీయ స్థాయిలో కీలక పదవి వస్తుందని ప్రచారం జరిగింది. తాజాగా మరో అప్‌డేట్ బయటకు వచ్చింది. ఫడ్నవీస్‌ను ముఖ్యమంత్రిని చేసి ఏక్‌నాథ్ షిండేను కేంద్రమంత్రిగా, ఆయన కుమారుడు శ్రీకాంత్ షిండేను మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా చేస్తారని ప్రచారం జరుగుతున్నది. మరొక ఉప ముఖ్యమంత్రిగా అజిత్ పవార్‌ను ప్రతిపాదించినట్లు సమాచారం. ఈ ఫార్ములా ద్వారా మూడు పార్టీలనూ ఆకర్షించేందుకు బీజేపీ ప్రయత్నిస్తున్నదని అంటున్నారు. ఇది షిండే గౌరవాన్ని తక్కువ చేయదని, ఈ విషయం తేలికగా పరిష్కారమవుతుందని బీజేపీ భావిస్తున్నది. అయితే షిండే ముఖ్యమంత్రి కావాలని శివసేన నేతలు గట్టిగా ఒత్తిడి తెస్తున్నారని కూడా చెబుతున్నారు.

## ప్రభుత్వ ఏర్పాటులో మహాయుతి విఫలం

### శివసేన (యూటీబీ) నేత సంజయ్ రౌత్ కీలక వ్యాఖ్యలు



అమరావతి, నవంబర్ 27

మహారాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రి ఎవరన్నది ఇంకా తేలలేదు. నాలుగు రోజులుగా ఈ అంశంపై తీవ్రంగా చర్చ నడుస్తోంది. గత శాసనసభ గడువు మంగళవారంతో ముగిసినప్పటికీ కొత్త ప్రభుత్వ ఏర్పాటుపై మహారాష్ట్రలో ఇంకా స్పష్టత రాలేదు. ముఖ్యమంత్రిగా ఎవరు బాధ్యతలు చేపట్టాలన్నదానిపై సందిగ్ధత కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో శివసేన (యూటీబీ) నేత సంజయ్ రౌత్ కీలక వ్యాఖ్యలు చేశారు. గత అసెంబ్లీ గడువు ముగిసినప్పటికీ ప్రభుత్వ ఏర్పాటులో మహాయుతి కూటమి విఫలమైందని విమర్శించారు. ఈ మేరకు రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనను అమలు చేయాలన్నారు . 'అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమికి భారీ మెజారిటీ వచ్చింది. నవంబర్ 26వ తేదీతో శాసనసభ పదవీకాలం కూడా ముగిసింది. అయినప్పటికీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోతోంది. ఇప్పటి వరకూ ముఖ్యమంత్రిని కూడా నిర్ణయించలేదు. మేమే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం అనే పరిస్థితి వచ్చినప్పుడు 26వ తేదీలోగా ప్రభుత్వం ఏర్పాటు చేయకపోతే రాష్ట్రపతి పాలన విధించాలి' అని సంజయ్ రౌత్ వ్యాఖ్యానించారు. కాగా, ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి భారీ విజయం సాధించిన విషయం తెలిసిందే. మొత్తం 288 అసెంబ్లీ స్థానాలకు గానూ.. బీజేపీకి 132, శివసేనకు 57, ఎన్సీపీకి 41 స్థానాలు లభించాయి. ఈ నేపథ్యంలో మహారాష్ట్ర కొత్త ప్రభుత్వం ఏర్పడటానికి మార్గం సుగమం చేస్తూ ముఖ్యమంత్రి పదవికి ఏక్‌నాథ్ షిండే మంగళవారం రాజీనామా చేశారు. కొత్త ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టేవరకూ ఆపద్ధర్మంగా కొనసాగాలని గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ షిండేను కోరారు.

## ఐఐటీ బాంబే విద్యార్థి అరెస్టు

### అతని ఎకౌంట్ నుంచి రూ.7.29 లక్షలు మాయం

ముంబై, నవంబర్ 27

ఐఐటీ ముంబై విద్యార్థి దారుణంగా మోసపోయాడు. అతని వద్ద నుంచి డిజిటల్ అరెస్టుతో రూ.7.29 లక్షలు కాజేశారు. ట్రాయ్ నుంచి ఫోన్ చేస్తున్నామని చెబుతూ ఓ వ్యక్తి అతన్ని బెదిరించాడు. ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల్లో డిజిటల్ అరెస్టులు ఎక్కువగా జరుగుతున్న విషయం తెలిసిందే. వివరాల్లోకి వెళ్తే.. ఈ ఏడాది జూలైలో ఓ గుర్తు తెలియని నెంబర్ నుంచి 25 ఏళ్ల స్టూడెంట్‌కు ఫోన్ కాల్ వచ్చింది. ట్రాయ్ ఆఫీసు నుంచి కాల్ చేస్తున్నామని, మొబైల్ నెంబర్‌పై 17 ఫిర్యాదులు ఉన్నాయని అతను బెదిరించాడు.

అయితే నెంబర్‌ను డీయాక్టివేట్ చేయకుండా ఉండేందుకు .. పోలీసుల నుంచి ఎన్వోసీ సర్టిఫికేట్ అవసరం ఉంటుందని ఆ ఉద్యోగి స్టూడెంట్‌కు చెప్పాడు. ఫోన్ కాల్‌ను సైబర్ క్రైం బ్రాంచ్ పోలీసులు ట్రాన్స్‌ఫర్ చేస్తున్నట్లు అతను చెప్పాడు. ఆ తర్వాత వాట్సాప్ కాల్‌లో ఓ వ్యక్తి పోలీసు ఆఫీసర్ దుస్తుల్లో కనిపించాడు.

బాధితుడి ఆధార్ నెంబర్ అడిగాడతను. ఆ నెంబర్ నుంచి మనీల్యాండరింగ్ జరుగుతున్నట్లు ఆరోపించాడు. యూపీఐ ద్వారా 29 వేలు ట్రాన్స్‌ఫర్ చేసేలా విద్యార్థిని వత్తిడి చేశాడు. ఆ తర్వాత డిజిటల్ అరెస్టు చేసిన విద్యార్థిని ఎవరితో కాంటాక్టు కాకుండా చేశాడు. తర్వాత రోజు ఫోన్ చేసి మరిన్ని డబ్బులు డిమాండ్ చేశాడు. ఆ సమయంలో బాధితుడు తన బ్యాంక్ వివరాలను వెల్లడించాడు. అప్పుడు అతని అకౌంట్ నుంచి ఏడు లక్షలు కాజేశారు. డబ్బులు తీసుకున్న తర్వాత.. ఇక ఎటువంటి అరెస్టులు ఉండవని స్టూడెంట్‌కు నిందితుడు భరోసా ఇచ్చాడు. డిజిటల్ అరెస్టు గురించి ఆన్‌లైన్‌లో తెలుసుకున్న తర్వాత.. ఆ విద్యార్థి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

## దిలావర్‌పూర్ గ్రామస్తులతో కలెక్టర్ చర్చలు

హైదరాబాద్, నవంబర్ 27

నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండలంలో ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటును రద్దు చేయాలని కోరుతూ రైతులు మహాధర్నా చేపట్టిన విషయం తెలిసిందే. అయితే మహాధర్నాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో పోలీసులు కొందరు రైతు ప్రతినిధులను అరెస్టు చేశారు. దీంతో ధర్నాలో అరెస్టు చేసిన ఆందోళనకారులను విడుదల చేయాలని కోరుతూ ఇవాళ రైతులు, మహిళలు పోలీసుస్టేషన్ నుంచి నిర్మల్-భైంసా రహదారి వైపు నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం దిగొచ్చింది. దిలావర్‌పూర్ రైతులతో కలెక్టర్ అభిలాష అభినవ్ చర్చలు జరిపారు. ఈ ఘటనపై ప్రభుత్వానికి నివేదిక పంపామని.. సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్లామని గ్రామస్తులకు తెలియజేశారు కలెక్టర్. ఈ నేపథ్యంలో ఇథనాల్ పరిశ్రమ పనులు నిలిపేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీచేశారు. అయితే కలెక్టర్ ఆదేశాలు ఇచ్చినా రైతులు, జనాలు ఇంకా ఆందోళన విరమించడం లేదు. ప్రభుత్వం లిఖిత పూర్వక హామీ ఇస్తేనే ఆందోళన విరమిస్తామని వారు డిమాండ్ చేస్తున్నారు. అంతకుముందు మహాధర్నాలో మహిళలు పురుగుల మందు డబ్బాలతో నిరసన తెలిపారు. జాతీయ రహదారిపై ఆందోళనకారుల బైఠాయించడంతో ట్రాఫిక్ ఎక్కడికక్కడే నిలిచిపోయింది.

## పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్‌పై హైకోర్టు ఆగ్రహం

### చనిపోతే గానీ స్పందించరా అని నిలదీత..?




హైదరాబాద్, నవంబర్ 27

నారాయణపేట జిల్లా మాగనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్ ఘటనపై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అధికారులు నిద్రపోతు న్నారా? అంటూ తీవ్రంగా స్పందిం చింది. వారంలో మూడుసార్లు ఫుడ్ పాయిజనింగ్ జరిగితే అధికారులు ఏం చేస్తున్నారని నిలదీసింది. స్కూల్‌లో ఫుడ్ పాయిజనింగ్ చాలా సీరియస్ అంశమని సీజే జస్టిస్ అలోక్ అరాధే అన్నారు. పిల్లలు చనిపోతే గానీ స్పందించరా? అంటూ హైకోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. అధికారుల నిర్లక్ష్యానికి ఈ ఘటన నిదర్శనమని.. ప్రభుత్వం ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకోవడం లేదంటూ తలంటింది. ఘటనపై వారంలోగా కౌంటర్ దాఖలు చేస్తామని ప్రభుత్వం తరఫున న్యాయవాది హైకోర్టుకు తెలుపగా.. ఆగ్రహం వ్యక్తం చేసింది. వివరాల సేకరణకు వారం సమయం ఎందుకని నిలదీసింది. హైకోర్టు ఆదేశిస్తేనే అధికారులు పని చేస్తారా? అని నిలదీసింది. నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేస్తే ఐదు నిమిషాల్లో హాజరవుతారని హైకోర్టు చెప్పింది. అధికారులకు కూడా పిలున్నారని.. మానవతా దృక్పథంతో వ్యవహరించాలని సూచించింది. ఘటనపై భోజన విరామం తర్వాత పూర్తి వివరాలు అందజేస్తామని ఏఏజీ కోర్టుకు తెలిపారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని హైకోర్టులో పిల్ దాఖలైంది. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినిపించారు. రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో తరుచూ భోజనం వికటిస్తుందని ప్రభాకర్ హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. నారాయణపేట జిల్లా మానగూరు జడ్పీ పాఠశాలలో మంగళవారం ఫుడ్ పాయిజనింగ్ జరిగిన విషయం తెలిసిందే. పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేసిన పిల్లలు అస్వస్థతకు గురయ్యారు. దాదాపు 30 మంది విద్యార్థులు వాంతులు, తలనొప్పి, కడుపు నొప్పితో బాధపడగా.. వెంటనే వారిని మక్తల్ ఆసుపత్రికి తరలించారు. పాఠశాలలో వారం వ్యవధిలోనే మరోసారి ఫుడ్ పాయిజనింగ్ జరిగింది. ఇంతకు ముందు 20న ఫుడ్ పాయిజనింగ్ కారణంగా వంద మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ పాయిజనింగ్ కేసులు వెలుగు చూస్తున్నాయి. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి గురుకుల పాఠశాలలోనూ ఫుడ్ పాయిజనింగ్ జరిగిన విషయం తెలిసిందే. 60 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటనలో చౌదరి శైలజ అనే విద్యార్థి పరిస్థితి విషమించి.. చివరకు చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం విధితమే. శైలజకు అక్టోబర్ 30న పాఠశాలలో వాంతులు విరేచనాలు కావడంతో వాంకిడి వైద్యశాలలో చికిత్స అందించారు. ఆ తర్వాత పరిస్థితి విష మించడంతో మంచిర్యాలలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేసి మెరుగైనవైద్యం కోసం హైదరాబా ద్‌లోని నిమ్స్‌కు తరలించారు. దాదాపు 20 రోజులుగా వెంటిలేటర్‌పై చికిత్సపొందిన విద్యార్థిని గత సోమవారం తుదిశ్వాస విడిచింది.

## మక్తల్‌లో పోలీసులు అత్యుత్సాహం

### బీఆర్ఎస్ నేతలను అరెస్టు చేసిన పోలీసులు



హైదరాబాద్, నవంబర్ 27

మక్తల్‌లో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు. మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సందర్శనకు వెళ్తారనే అనుమానంతో బుధవారం తెల్లవారు జామున మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు నియోజకవర్గవ్యాప్తంగా వివిధ మండలాలకు చెందిన నేతలను అరెస్టు చేసి జిల్లాలోని వివిధ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డిని మద్దూర్ పోలీస్ స్టేషన్‌కు నారాయణపేట పోలీసులు తరలించారు. మాగనూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో ఫుడ్ ఫాయిజన్‌తో విద్యార్థులు అవస్థతకు గురయ్యారు. ప్రస్తుతం వారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో విద్యార్థులు, తల్లిదండ్రులకు మద్దతుగా బీఆర్ఎస్ నేతలు ఆందోళన నిర్వహించే అవకాశం ఉందనే అనుమానంతో బుధవారం తెల్లవారు నుంచే పోలీసులు అరెస్టులకు దిగారు. అరెస్టు చేసిన నాయకులను జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లకు తరలిస్తున్నారు. మాగనూరులో నిరసనలు, ఆందోళనలు జరుగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా డీఎస్పీ లింగయ్య నేతృత్వంలో భారీగా పోలీసులను మోహరించారు. చిట్టెం రామ్మోహన్ రెడ్డి అక్రమ అరెస్టు నిరసిస్తూ బీఆర్ఎస్ నేతలు మక్తల్ జాతీయ రహదారిపై ఆందోళన చేపట్టారు. వారిని పోలీసులు బలవంతంగా పోలీసులు అరెస్టు చేసి.. ఠాణాకు తరలించారు. పోలీసుల అత్యుత్సాహంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

## మెడికల్ ఆఫీసర్ తొలగింపు.. ముగ్గురు సిబ్బందిపై వేటు

లక్నో,నవంబర్ 27 ఉత్తరప్రదేశ్‌లోని ఝాన్సీ ఆస్పత్రిలో జరిగిన అగ్నిప్రమాదంలో పది మంది శిశువులు మృతిచెందిన విషయం తెలిసిందే. ఆ ఘటనపై ఆ రాష్ట్ర సర్కారు చర్యలు తీసుకున్నది. ఝాన్సీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ నరేంద్ర సింగ్ సెంగార్‌ను తొలగించారు. ఆ కాలేజీకి చెందిన మరో ముగ్గురు సిబ్బందిని సస్పెండ్ చేశారు. నవంబర్ 15వ తేదీ జరిగిన ప్రమాదానికి చెందిన నివేదికను నలుగురు సభ్యుల కమిటీ ఇచ్చింది. డిప్యూటీ సీఎం బ్రజేశ్ ఠాక్ ఈ చర్యలు తీసుకున్నారు. ఆ రాష్ట్ర ఆరోగ్యశాఖ బాధ్యతలు ఆయనే చూసుకుంటున్నారు.

## రోప్‌వే ప్రాజెక్టుపై ఆందోళన




శ్రీనగర్, నవంబర్ 27

జమ్మూకశ్మీర్‌లోని కాట్రా బేస్ క్యాంప్ వద్ద రోప్‌వే ప్రాజెక్టును చేపట్టాలని నిర్ణయించారు. ట్రెక్కింగ్ రూట్‌లో ఆ రోప్‌వే నిర్మించాలనుకున్నారు. కానీ రియాజీ జిల్లాకు చెందిన కార్మికులు, షాపు ఓనర్లు.. ఆ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు 8 మందిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. భూపిందర్ సింగ్, సోహన్ చాంద్ నేతృత్వంలోని ఆందోళనకారులు.. ప్రతిపాదిత రోప్‌వే ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు.

## సంపాదకీయం

### విశాఖ రైల్వే జోన్ వల్ల ఎన్ని ఉద్యోగాలు వస్తాయి?

విశాఖపట్నం కేంద్రంగా ఉన్న దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటులో కీలక పరిణామం చోటు చేసుకుంది. రైల్వే జోన్ కార్యాలయం నిర్మాణానికి రైల్వేశాఖ టెండర్లను ఆహ్వానించింది. అర్హత కలిగిన సంస్థలు డిసెంబర్ 27లోగా టెండర్లు దాఖలు చేయాలని ప్రకటనలో ప్రభుత్వం పేర్కొంది. టెండర్లు దక్కించుకున్న సంస్థలు రెండేళ్లలో భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని తెలిపింది. ఎన్నో ఏళ్లుగా విశాఖ రైల్వే జోన్ కోసం అనేక ఉద్యమాలు, పోరాటాలు జరిగాయి. ఇప్పుడు దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యాలయం నిర్మాణం కోసం టెండర్ల ఆహ్వానించడం వరకు పక్రియ వచ్చింది. టెండర్ల పక్రియ మొదలు కావడంతో ఇక

రైల్వే జోన్ పనులు మొదలైనట్లేనా? రైల్వే జోన్ పనులు మొదలవ్వడమంటే పెద్ద పెద్ద కార్యాలయాలు కట్టి, ఆ తర్వాత పనులు ప్రారంభించడం కాదు. విశాఖలోని వాల్తేరు రైల్వే డివిజన్‌కు

అనేక స్థలాలు, భవనాలు ఉన్నాయి. వాటిలో మొదలు పెట్టినా చాలు. ఏదీ ఏమైనా దక్షిణ కోస్తా రైల్వే పనులకు టెండర్లను పిలిచే వరకు ప్రస్తుతం అడుగు పడింది కాబట్టి, అనుకున్న సమయానికి పనులు పూర్తయ్యేటట్లు చూస్తే చాలు. కార్యాలయాల నిర్మాణానికి రెండేళ్ల గడువు విధించింది రైల్వేశాఖ. కానీ ఆ తర్వాత కూడా 'అనివార్య కారణాల వలన' అంటూ పనులు నిలిపివేయడం, కాలపరిమితి పెంచడం లాంటివి చేయొచ్చు. ఇలాంటివి జరక్కుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. అప్పుడే ప్రజలు విశాఖ రైల్వే జోన్‌పై కేంద్రానికి, రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని నమ్ముతారు.

ప్రస్తుతం టెండర్లను ఆహ్వానించి దక్షిన కోస్తా రైల్వే జోన్ కార్యాలయాలను రూ. 149.16 కోట్ల వ్యయంతో నిర్మించనున్నారు. గతంలో రైల్వేశాఖకు ఏపీ ప్రభుత్వం కేటాయించిన ముడసర్లోవలోని 52 ఎకరాల స్థలంలోనే ఈ నిర్మాణాలు జరగనున్నాయి. రిజర్వాయర్ పక్కనే ఉండటంతో ఏమైనా ఇబ్బందులు వస్తాయేమోనని గతంలో రైల్వేశాఖ అభ్యంతరాలు వ్యక్తం చేసింది. అయితే అటువంటి ఇబ్బందేమీరాదని రాష్ట్రప్రభుత్వం స్పష్టతనివ్వడంతో ఇప్పుడు ఆ

భూములను ఖరారు చేసింది. మొత్తం 11 అంతస్తుల్లో భవన నిర్మాణం జరగనుంది. ఇందులో రెండు సెల్లార్ పార్కింగ్ ఎ÷–లోర్లు ఉంటాయి. క్కడ దక్షిణ కోస్తా జోన్ జనరల్ మేనేజర్ కార్యాలయం, ఇతర ఉన్నతాది .కారుల ఆఫీసులు ఉంటాయి. జోన్ కార్యకలాపాలు ప్రారంభించాలంటే ఒక జనరల్ మేనేజర్, ఆయన సపోర్టింగ్ స్టాఫ్ కొన్ని కార్యాలయాలు ఉంటే చాలు. మొత్తంగా దీనికి 2 వేల మంది ఉద్యోగులు అవసరమవుతారు. పూర్తి స్థాయిలో కార్యకలాపాలు ప్రారంభించే నాటికి వారి సంఖ్య క్రమంగా 3 వేలకు చేరుతుంది. ఇప్పటికే ఇక్కడ పని చేస్తున్న వారు కొందరు ఉన్నారు కాబట్టి, చాలా

తక్కువ మంది ఉద్యోగులు కొత్తగా అవసరమవుతారు. వీరందరూ డిజాస్టర్ మేనేజ్‌మెంట్,

ఆపరేటింగ్ డిపార్ట్‌మెంట్, కంట్రోల్ రూం, అడిటోరియం, మెకానికల్.. ఇలా మొత్తం 18 రకాల విభాగాలు, దానికి సంబంధించిన అనుబంధ కార్యాలయాలలో పని చేస్తుంటారు. మొత్తానికి త్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నమైన దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఇప్పటికైనా సాకారమవటం హర్షనీయం.

దానీ కేసుపై ఏపీలో ఎందుకింత నిశ్వబ్దం

గన్ హయాంలో చాయ్, సమోసాల కోసం పెట్టిన ఖర్చు మీదే నానా రచ్చ చేస్తున్న తెలుగుదేశం నేతలు, అదానీ – జగన్ వివాదంలో ఎందుకు సైలెంట్ గా ఉన్నారనేది ఆసక్తిని రేపుతోంది. అసెంబ్లీలో మొక్కుబడిగా అది కూడా అదానీ ప్రస్తావన లేకుండా చంద్రబాబు చేసిన ప్రకటన తప్ప తెలుగుదేశం నేతల నుంచి సౌండ్ లేదు. దేశంలోనే ప్రముఖ వ్యాపారవేత్త గౌతమ్ అదానీ ఆర్థిక అవకతవకలకు పాల్పడ్డారంటూ అమెరికాలో కేసు నమోదైంది. అమెరికాలో

పెట్టుబడిదారుల నుంచి సేకరించిన డబ్బును భారత్‌లోని వివిధ రాష్ట్రాల ప్రభుత్వాలకు లంచాలు ఇచ్చేందుకు వినియోగించారనేది ప్రధాన ఆరోపణ. ఆ లంచాల్లో 80 శాతానికి పైగా అప్పటి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలోని కీలక వ్యక్తికి ఇచ్చినట్టు కూడా అందులో పేర్కొన్నారు. నిర్దిష్టంగా చెప్పుకుంటే సోలార్ విద్యుత్ ఒప్పందాల కాంట్రాక్టులను దక్కించుకు నేందుకు దేశంలోని ఐదు రాష్ట్ర ప్రభుత్వాలకు 2,029 కోట్ల రూపాయలు లంచాలు ఇవ్వగా, ఆంధ్రప్రదేశ్‌లోని గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలోని కీలక వ్యక్తికి ఒక్కరికే 1,750 కోట్ల రూపాయలు ఇచ్చినట్లు అమెరికా ప్రాసిక్యూటర్ ఈ కేసుపత్రాల్లో పేర్కొన్నారు. ఎంత చర్చ రచ్చ ఉంటుందనుకోవాలి? కానీ అటువం టిదేమీ లేదు. తప్పదన్నట్టు అసెంబ్లీలో ముక్తసరిగా మాట్లాడి ముగించిన చంద్రబాబు రెస్పాన్స్ తప్ప, రాష్ట్ర అసెంబ్లీలో ఒక్క సీటు కూడా లేని కాంగ్రెస్ స్పందన తప్ప ముఖ్యమైన పార్టీల నుంచి అంతులేని సైలెన్స్.

# ప్రభుత్వాలపై ఎందుకింత వ్యతిరేకత!

ఏడాది ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో ఎన్నికలు జరిగిన పది ప్రధాన దేశాల్లో ఓటర్ల ఆగ్రహమే ఫలితాల్లో కనిపించింది. అమెరికా, దక్షిణ కొరియా, దక్షిణాఫ్రికా, ఫ్రాన్స్, యునైటెడ్ కింగ్‌డమ్, జపాన్, అ÷–జర్గ÷ంటీనా, సోలమన్ ఐలాండ్స్, తైవాన్, ఇండోనేసియా... తో పాటు ఈ ఏడాది మరో 50కి పైగా దేశాల మధ్యా ఓ అరుదైన సారూప్యత ఏర్పడింది. అది, ఈసారి ఎన్నికలకు వెళ్లిన దేశాల్లో 80శాతం ప్రభుత్వాలు పరాజయం పాలయ్యాయి. ఈ ఏడాది 70కి పైగా

దేశాలు ఎన్నికల పరీక్షకు నిలవడంతో 2024ను ప్రజాస్వామ్య సంవత్సరంగా అభివర్ణించారు. భారత్, అమెరికా, యూకే, యూరోపియన్ యూనియన్, జపాన్, రష్యాలాంటి అనేక చోట్ల ఈ ఏడాది ఎన్నికలు జరిగాయి. అంటే... ప్రపంచ జనాభాలో సగం కంటే ఎక్కువ మంది తమ మనసులో మాట వినిపించే సంవత్సరంలా నిలిచిందీ 2024. అయితే ఈ దేశాల్లోని మానవాళి మాత్రం తాము 'బతకలేకపోతున్నాం... పరిస్థితులను మార్చండి... పాలనను మెరుగు

పర్చండి' అని నినదించింది. ఖండాలు, దేశాలు, పార్టీలు, నాయకులు, సంస్కృతులు వేరైనా అన్ని దేశాల్లోనూ ప్రజల రియాక్షన్ ఒక్కటే. అమెరికా నుంచి ఇండోనేసియా దాకా ప్రపంచవ్యాప్తంగా ఎన్నికల తీర్పుల అంతరార్థం ఇదే! మరికొన్ని రోజుల్లో సంవత్సరం ముగుస్తున్న దశలో... అనేక దేశాల్లో ఎన్నికలు ముగిశాయి. వీటిలో కేవలం 20శాతం దేశాల్లో మాత్రమే పార్టీలు అధికారాన్ని నిలబెట్టుకున్నాయి. మిగిలిన అన్ని చోట్లా అధికారంలో ఉన్నవారికి ప్రజలు చుక్కలు చూపించారు. వ్యతిరేక ఓటుతో గద్దె దించారు. యూకేలో దశాబ్దకాలంగా అధికారంలో ఉన్న కన్జర్వేటివ్ పార్టీని ఇంటికి పంపించారు. న్యూజిలాండ్‌లో లేబర్ పార్టీ, జపాన్‌లో ఎల్‌డీపీ, దక్షిణాఫ్రికాలో ఏఎన్‌సీ, తాజాగా అమెరికాలో డెమోక్రాట్లను తిరస్కరించారు. దక్షిణాఫ్రికాలో




నెల్సన్ మండేలా పార్టీ ఏఎన్‌సీ... తొలిసారి ఘోర పరాజయం పాలైంది. అమెరికాలో అధికారంలో ఉన్న పార్టీ వరసగా ఓడిపోవటం వందేళ్లలో ఇదే తొలిసారి

. ఒబామా తర్వాత డెమోక్రాట్లు, ట్రంప్ తర్వాత రిపబ్లికన్లు, మళ్లీ ఇప్పుడు బైడెన్ తర్వాత డెమోక్రాట్లు ఓడిపోయారు. నాలుగేళ్ల కిందట వద్దనుకున్న, అనేక కేసులు ఎదుర్కొంటున్న డొనాల్డ్ ట్రంప్‌నే మళ్లీ అమెరికా ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించుకున్నారంటే వారిలో ప్రస్తుత ప్రభుత్వ తీరుపై ఎంత వ్యతిరేకత గూడుకట్టుకుందో తెలిసిపోతోంది. ండాల సరిహద్దులను చెరిపేసుకొని ప్రపంచవ్యాప్తంగా కనిపిస్తున్న ఈ ట్రెండ్ చెబుతున్నదేంటి? భౌగోళిక రాజకీయాలు, యుద్ధాలు, ద్రవ్యోల్బణం, నిరుద్యోగిత, వలసలు... అన్నీ కలిసి రాజకీయ, సామాజిక, ఆర్థిక అసమానతలు, అస్తవ్యస్త పరిస్థితులను సృష్టిస్తున్నాయి. అవి అన్ని దేశాల్లోనూ ప్రజలను

ఇబ్బంది పెడుతున్నాయి. మరోవైపు ఉద్యోగాలు ఊడుతు ండటం, జీతాలు తగ్గుతుండటం... ప్రజలను అనిశ్చితిలోకి నెట్టాయి. ఫలితమే ప్రభుత్వాలపై వ్యతిరేకత! ప్రపంచవ్యాప్త వ్యతిరేకత! మరి కొత్త నాయకత్వాలు ప్రజల తీర్పును ఎంతవరకు గౌరవిస్తాయనేది చూడాల్సివుంది.

# పింఛన్ కోసం వృద్ధులు పడిగాపులు

- నాటి ప్రభుత్వంలో ఠంఛన్ వచ్చేది..
- కాంగ్రెస్ హయాంలో 20 దాటినా రాని పరిస్థితి
- ట్విటర్ వేదికగా విమర్శలు గుప్పించిన మాజీ మంత్రి కేటీఆర్

హైదరాబాద్, నవంబర్ 27

మాజీ సీఎం కేసీఆర్ పాలనలో వృద్ధులు ఎవరి మీద ఆధారపడకుండా మందు బిళ్లలు, ఇంటి నిత్యావసరాలు పింఛన్ డబ్బులతో తెచ్చుకునేవారని, కానీ కాంగ్రెస్ పాలనలో అది సాధ్యం కావడం లేదని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ఏలుబడిలో వృద్ధులు పింఛన్ల కోసం పడిగాపులు పడుతున్నారన్నారు. నెలానెలా సరైన సమయంలో పింఛన్లు ఇవ్వకపోవడంతో వృద్ధులు, వికలాంగులు తీవ్ర ఇబ్బందులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ క్రమంలో నిత్యం ఎక్కడో చోట పింఛన్ల కోసం




రోడ్డెక్కుతున్న ప్రభుత్వానికి పట్టడం లేదని విమర్శించారు. నారాయణపేట జిల్లా ధన్వాడ మండల కేంద్రంలో పింఛన్ వృద్ధులు రోడ్డెక్కి వెంటనే పింఛన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారని గుర్తు చేశారు. కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో నెలనెలా సక్రమంగా పింఛన్ వచ్చేదని.. కాంగ్రెస్ ప్రభుత్వం అధి కారంలోకి వచ్చినంక పింఛన్ డబ్బుల కోసం ఎదురుచూడాల్సి వస్తుందని వాపోయారు. 18 నుంచి 20వ తేదీలోగా పోస్టాఫీసుల్లో ఇచ్చేవారని.. నవంబర్ 25వ తేదీ వచ్చినా ఇంకా డబ్బులు ఇవ్వలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండురోజుల్లోనే వచ్చేలా చూస్తామని పోలీసులు హామీ ఇవ్వడంతో వృద్ధులు శాంతించారు. తెలంగాణాలో పింఛన్ల కోసం కోసం వృద్దులు రోడ్డెక్కుతారని ఎవరు అనుకున్నారు.. టంచన్‌గా అకౌంట్లో పడే పడే పైసలు ఆగిపోతాయని ఎవరునుకున్నారు? అన్నారు. మూసీ బ్యూటిఫికేషన్ కోసం లాక్షా యాభై వేల కోట్లు వెదజల్లి.. కనికరం లేకుండా వృద్ధుల పెన్షన్ డబ్బులను ఆపుతారని అనుకున్నారన్నారు. మందుబిల్లల కోసం కొడుకులు, కోడళ్ల దగ్గర చేయిచాచే అవసరమే లేని రోజుల నుంచి మళ్లీ వేడుకునే 'మార్పు' వస్తుందని ఎవరు ఊహించారని.. అణువణువునా కర్కశత్వాన్ని నింపుకున్న ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటా ఇక్కట్లే ఉంటాయని ఎవరనుకున్నారు..? మార్పు ఇంత మోసగిస్తుందని ఎవరనుకున్నారు? అంటూ 'ఎక్స్' (ట్విట్టర్)లో పోస్ట్ పెట్టారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో బెయిల్ కోసం పోలీసులు విశ్వ ప్రయత్నాలు

## తిరుపతన్న బెయిల్ పిటిషన్ డిసెంబర్ 18వ తేదీకి వాయిదా

న్యూఢిల్లీ, నవంబర్ 27

తెలంగాణ రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ కేసు ఎంతటి దుమారాన్ని రేపిందో అందరికీ తెలిసిందే. ఈ కేసులో అరెస్ట్ అయిన పోలీసు అధికారులు బెయిల్ కోసం విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. అయితే వారికి ప్రతీసారీ నిరాశే మిగులుతోంది. ఈ కేసులో అరెస్ట్ అయిన పోలీస్ అధికారి తిరుపతన్న తనకు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో బెయిల్ కోసం అదనపు ఎస్పీ తిరుపతన్న సుప్రీం కోర్టులో వేసిన పిటిషన్‌పై బుధవారం విచారణ జరిగింది. దీనిపై కౌంటర్ దాఖలు చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమయం కోరింది. దీంతో జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ కోటేశ్వర్ సింగ్‌ల ధర్మాసనం కౌంటర్ దాఖలుకు రెండు వారాల సమయం ఇస్తూ.. తదుపరి విచారణ డిసెంబర్ 18వ తేదీకి వాయిదా వేసింది. కాగా ఫోన్ ట్యాపింగ్ కేసులో అదనపు ఎస్పీ తిరుపతన్నను పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. బెయిల్ కోసం హైకోర్టులో పిటిషన్ వేయగా.. అందుకు న్యాయస్థానం అంగీకరించలేదు. తిరపతన్నకు బెయిల్ రద్దు చేస్తూ హైకోర్టు తీర్పునిచ్చింది. అయితే హైకోర్టు బెయిల్ రద్దు చేయడాన్ని సవాల్ చేస్తూ ఆయన సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై గురువారం (అక్టోబర్ 24న) న్యాయస్థానం విచారణ చేసింది. జస్టిస్ బీవీ నాగరత్న , జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. ఈ కేసుకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది.



తెలంగాణ ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. ఛార్జ్‌షీట్ ఫైల్ చేసి మూడు నెలలు అయిన తర్వాత కూడా హైకోర్టు బెయిల్ ఎందుకు నిరాకరించిందని ధర్మాసనం ప్రశ్నిస్తూ.. తరుపరి విచారణను నవంబర్ 27కు వాయిదా వేసింది. ఈరోజు విచారణ జరిపిన సుప్రీం కోర్టు తదుపరి డిసెంబర్ 18వ తేదీకి వాయిదా వేసింది. కాగా.. ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న తిరుపతన్నకు ఇటీవల హైకోర్టు బెయిల్ రద్దు చేసిన విషయం తెలిసిందే. తిరుపతన్న దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను న్యాయస్థానం నిరాకరించింది. తిరుపతన్న ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు ఆధారాలు ఉన్న నేపథ్యంలో బెయిల్ ఇవ్వలేమని స్పష్టం చేసింది. కేసు విచారణ కీలక దశలో ఉన్న సమయంలో బెయిల్ ఇస్తే... దాన్ని వల్ల దర్యాప్తుపై ప్రభావం పడే అవకాశం ఉంటుందని హైకోర్టుకు పోలీసులు తెలియజేశారు. పోలీసుల వాదనలతో హైకోర్టు ఏకీభవించింది. ఫోరెన్సిక్ ల్యాబరేటరీ నివేదిక ప్రకారం దర్యాప్తు చేయాలని ఖాకీలను కోర్టు ఆదేశించింది. అలాగే తిరుపతన్నకు బెయిల్ మంజూరు చేయలేమని స్పష్టం చేస్తూ.. ఈ కేసును హైకోర్టు ధర్మాసనం కొట్టివేసింది. దీంతో హైకోర్టును తీర్పును సవాల్ చేస్తూ తిరుపతన్న సుప్రీంను ఆశ్రయించారు.

# ముగిసిన ఐపీఎల్ మెగా వేలం




సౌదీ అరేబియాలోని జెద్దా నగరంలో ఐపీఎల్ 2025 మెగా వేలం రెండు రోజుల పాటు విజయవంతంగా జరిగింది. ఈ భారీ ఈవెంట్‌లో మొత్తం 577 మంది ఆటగాళ్లు తమ అదృష్టాన్ని పరీక్షించుకోగా, 182 మంది ఆటగాళ్లు వేలంలో అమ్ముడయ్యారు. మరో 395 మంది ఆటగాళ్లను ఫ్రాంచైజీలు ఎంచుకోలేదు. 8 మంది ఆటగాళ్లను ఫ్రాంచైజీలు రైట్ టు మ్యాచ్ కార్డుతో తనవారిని ఎంచుకున్నాయి. ఈ వేలంలో ఫ్రాంచైజీలు మొత్తం రూ.639.15 కోట్లు ఖర్చు చేశాయి. లక్నో సూపర్ జెయింట్స్ జట్టు రిషబ్ పంత్‌ను అత్యధికంగా రూ.27 కోట్లకు కొనుగోలు చేశారు. ఐపీఎల్ 2025 సీజన్ మార్చి 14 నుంచి ప్రారంభమవనుంది. ఈ సీజన్‌లో ఫ్రాంచైజీలు తీసుకున్న కొత్త ఆటగాళ్లతో జట్లు మరింత బలంగా కనిపిస్తున్నాయి.

చెన్నై సూపర్ కింగ్స్ జట్టు

నూర్ అహ్మద్ (10 కోట్లు), రవిచంద్రన్ అశ్విన్ (9.75కోట్లు), డెవాన్ కాన్వే (6.25 కోట్లు)

ఖలీల్ అహ్మద్ (4.8 కోట్లు) రచిన్ రవీంద్ర (4 కోట్లు, %=వీ%) అన్షుల్ కంబోజ్ (3.4 కోట్లు) రాహుల్ త్రిపాఠి (3.4 కోట్లు) సామ్ కర్రన్ (2.4 కోట్లు) గుర్జప్నీత్ సింగ్ (2.2 కోట్లు) నాథన్ ఇల్లిస్ (2 కోట్లు)

దీపక్ హుడా (1.7 కోట్లు) జేమీ ఓవర్టన్ (1.5 కోట్లు) విజయ్ శంకర్ (1.2 కోట్లు) వన్ష్ బేడీ (55 లక్షలు) ఆంద్రే సిద్దార్థ్ (30 లక్షలు) శ్రేయస్ గోపాల్ (30 లక్షలు) రామకృష్ణ ఘోష్ (30 లక్షలు) కమలేశ్ నాగర్‌కోటి (30 లక్షలు) ముకేశ్ చౌదరీ (30 లక్షలు) షేక్ రషీద్ (30 లక్షలు)

ఢిల్లీ క్యాపిటల్స్


కేఎల్ రాహుల్ (14 కోట్లు) మిచెల్ స్టార్క్ (11.75 కోట్లు) టి నటరాజన్ (10.75 కోట్లు) జేక్ ఫ్రేజర్ మెక్‌గుర్క్ (9 కోట్లు, %=వీ%) ముకేశ్ కుమార్ (8 కోట్లు, %=వీ%) హ్యారీ బ్రూక్(6.25 కోట్లు)

అషుతోశ్ శర్మ (3.8 కోట్లు) మోహిత్ శర్మ (2.2 కోట్లు) ఫాఫ్ డుప్లెసిస్ (2 కోట్లు) సమీర్ రిజ్వీ (95 లక్షలు) డొనొవన్ ఫెరియెరా (75 లక్షలు) దుష్మంత చమీరా (75 లక్షలు)

విప్రాజ్ నిగమ్ (50 లక్షలు) కరుణ్ నాయర్ (50 లక్షలు) మాధవ్ తివారి (50 లక్షలు) త్రిపురణ విజయ్ (30 లక్షలు) మాన్వంత్ కుమార్ (30 లక్షలు) అజయ్ మండల్ (30 లక్షలు) దర్శన్ నల్కండే (30 లక్షలు)

గుజరాత్ టైటాన్స్

జోస్ బట్లర్ (15.75 కోట్లు) సిరాజ్ (12.25 కోట్లు) రబాడ (10.75 కోట్లు) ప్రసిద్ధ్ కృష్ణ (9.5 కోట్లు) వాషింగ్టన్ సుందర్ (3.2 కోట్లు) షెర్ఫాన్ రూథర్‌ఫోర్డ్ (2.6 కోట్లు) గెరాల్డ్ కొయెట్జీ (2.4 కోట్లు)గ్లెన్ ఫిలిప్స్ (2 కోట్లు) సాయి కిషోర్ (2 కోట్లు, %=వీ%) మహిపాల్ లోమ్రార్ (1.7 కోట్లు) గుర్నూర్ సింగ్ బ్రార్ (1.3 కోట్లు) అర్షద్ ఖాన్ (1.3 కోట్లు) కరీమ్ జనత్ (75 లక్షలు) జయంత్ యాదవ్ (75 లక్షలు) ఇషాంత్ శర్మ (75 లక్షలు) కుమార్ కుషాగ్రా (65 లక్షలు) మానవ్ సుతార్ (30 లక్షలు) కుల్వంత్ కేజ్రోలియా (30 లక్షలు) అనూజ్ రావత్ (30 లక్షలు) నిషాంత్ సింధు (30 లక్షలు)



# రెజ్లర్ బజరంగ్ పూనియాపై 4 ఏళ్ల నిషేధం

భారత ప్రముఖ రెజ్లర్ బజరంగ్ పునియాపై నేషనల్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ కఠిన చర్యలు తీసుకుంది. యాంటీ డోపింగ్ నిబంధనలు ఉల్లంఘించినందుకు అతనిపై నాలుగేళ్ల నిషేధం విధించింది. ఈ నిర్ణయం పునియాకి ఆటగాడిగా అతని భవిష్యత్తు మీద గట్టి ప్రభావం చూపనుంది. మార్చి 10న జాతీయ జట్టుకు ఎంపిక ట్రయల్స్ సందర్భంగా డోప్ టెస్ట్ కోసం నమూనా ఇవ్వడానికి బజరంగ్ నిరాకరించడంతో ఈ నిర్ణయానికి వచ్చింది. అంతకుముందు, ఏప్రిల్ 23న టోక్యో ఒలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించిన పునియాను తాత్కాలి కంగా సస్పెండ్ చేసింది. అనంతరం, ప్రపంచ రెజ్లింగ్ సంస్థ యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్) కూడా అతనిపై చర్యలు తీసుకుంది. ఈ నిషేధంపై బజరంగ్ అప్పీల్ చేశాడు. మే 31న,క్రమశిక్షణా డోపింగ్ ప్యానెల్ నోటీసు జారీ చేయడంతో, అప్పటికే ఉన్న నిషేధాన్ని తాత్కాలికంగా రద్దు చేసింది. అయితే, జూన్ 23న నాడా అతనికి అధికారిక నోటీసు పంపింది. ఇదిలా ఉండగా, బజరంగ్ తన సహచర రెజ్లర్ వినేష్ ఫోగట్‌తో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు.

పార్టీలో అతనికి ఆల్ ఇండియా కిసాన్ కాంగ్రెస్ బాధ్యతలు అప్పగించారు. జూలై 11న బజరంగ్ నేరారోపణలను ధైర్యంగా సవాలు చేశాడు. చివరికి, సెప్టెంబర్ 20, అక్టోబర్ 4న జరిగిన విచారణల తర్వాత ఈ నిషేధం అమలులోకి వచ్చింది.

# జస్ప్రీత్ బుమ్రాను ఎదుర్కొనే అవకాశం రానందుకు హ్యాపీ



మాజీ క్రికెటర్ నాజర్ హుస్సేన్ వ్యాఖ్య

2024 బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భారత్ అద్భుత విజయంతో శుభారంభం చేసింది. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్టులో టీమ్ఇండియా 295 పరుగుల తేడాతో ఆస్ట్రేలియాను ఓడించింది. ఈ విజయంలో కెప్టెన్ జస్‌ప్రీత్ బుమ్రా కీలక పాత్ర పోషించాడు. అద్భుత ప్రదర్శనతో బుమ్రా 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచాడు. అయితే, ప్రతి సిరీస్‌లో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మల గురించే ఎక్కువగా చర్చ జరుగుతుందని, బుమ్రాకు తగిన గుర్తింపు దక్కడం లేదని మాజీ క్రికెటర్ నాజర్ హుస్సేన్ వ్యాఖ్యానిం చారు. "భారత్ ఇటీవల న్యూజిలాండ్‌తో జరిగిన సిరీస్‌ను కోల్పోయిన తర్వాత అందరూ విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ బ్యాటింగ్ వైఫల్యాల గురించే చర్చించారు. కానీ బుమ్రా బౌలింగ్ నాణ్యత గురించి పెద్దగా ఎవరూ మాట్లాడలేదు. భారత పిచ్‌లపై బుమ్రా అద్భుతమైన వేగం చూపించగలడు. ఆసీస్‌తో తొలి టెస్టుకు ముందు కూడా అతడు యార్కర్లు వేస్తాడు, బౌన్సర్లు సంధిస్తాడు, బంతులను నెమ్మదిగా వేస్తాడు అనే విషయం స్పష్టమైంది. కానీ అందరి దృష్టి మాత్రం కోహ్లీ మీదే ఉంది. రోహిత్ శర్మ ఆ మ్యాచ్‌కి అందుబాటులో లేకపోవడంతో జట్టు బ్యాలెన్స్‌పై ప్రశ్నలెత్తాయి. నాజర్ హుస్సేన్ ప్రకారం, బుమ్రా ప్రపంచంలోని అత్యుత్తమ బౌలర్లలో ఒకడిగా నిలిచాడు. అతని గణాంకాలు ఈ విషయాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయి.

150 వికెట్లకు పైగా తీసిన బౌలర్లలో అత్యంత తక్కువ సగటు కలిగిన రెండో బౌలర్ బుమ్రా. సెకండ్ వరల్డ్ వార్ తర్వాత ఈ ఘనత సాధించిన టాప్ బౌలర్ కూడా అతడే. ముఖ్యంగా, ఆస్ట్రేలియా గడ్డపై ఆ జట్టును ఓడించడంలో బౌలర్ల పాత్ర చాలా అరుదుగా కనిపిస్తుంది. అయితే, కెప్టెన్‌గానూ బుమ్రా తన బాధ్యతలను సమర్థంగా నిర్వహించి జట్టు విజయానికి దోహదపడ్డాడు" అని హుస్సేన్ ప్రశంసించారు. ఈ విజయంతో టీమ్ఇండియా ట్రోఫీలో ముందంజ వేసింది. జస్‌ప్రీత్ బుమ్రా తన కెప్టెన్సీతోనే కాకుండా, అద్భుతమైన బౌలింగ్‌తో మ్యాచ్ ఫలితాన్ని మార్చివేశాడు. ఇది బుమ్రా క్రికెట్ కెరీర్‌లో మరొక కీలక మైలురాయిగా నిలిచింది.

# టెస్టు ర్యాంకింగ్స్‌లో జస్ప్రీత్ బుమ్రా నెంబర్ వన్



టీమిండియా స్టార్ పేసర్ జస్పిత్ బుమ్రా ఐసీసీ మెన్స్ టెస్ట్ బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో నంబర్ వన్ స్థానాన్ని దక్కించుకున్నారు. ఇటీవల ఆస్ట్రేలియాతో పెర్త్‌లో జరిగిన తొలి టెస్టులో 8 కీలక వికెట్లు తీసిన బుమ్రా, ఈ విజయంతో టీమిండియాకు 295 రన్స్ భారీ తేడాతో గెలుపు అందించారు. ఈ ప్రదర్శనతో బుమ్రా, కగిసో రబాడ, జోష్ హేజిల్‌వుడ్‌లను వెనక్కి నెట్టి అగ్రస్థానాన్ని సాదించాడు. బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో యశస్వి జైస్వాల్ రెండో స్థానానికి ఎగబాకారు. పెర్త్ మ్యాచ్‌లో 161 రన్స్ చేసి 825 పాయింట్లతో కెరీర్ బెస్ట్ సాధించారు. అయితే జో రూట్ కంటే 78 పాయింట్ల తేడాతో వెనుకంజలో ఉన్నారు. మరోవైపు 89 రన్స్ చేసిన ట్రావిస్ హెడ్ టాప్ 10లోకి చేరి 10వ స్థానంలో నిలిచారు. విరాట్ కోహ్లీ తన 30వ టెస్ట్ సెంచరీతో 13వ స్థానానికి ఎగబాకిన విషయం తెలిసిందే. టెస్ట్ ఆల్‌రౌండర్స్ జాబితాలో రవీంద్ర జడేజా, ఆర్. అశ్విన్ వరుసగా మొదటి రెండు స్థానాల్లో నిలిచారు. ఆసీస్‌తో తొలి టెస్ట్ ఆడకపోయినప్పటికీ, ఈ జాబితాలో వారు ర్యాంకులను నిలబెట్టుకున్నారు.

ఇక టెస్ట్ బౌలర్స్ ర్యాంకింగ్స్‌లో మొహమ్మద్ సిరాజ్ 25వ స్థానంలో ఉన్నారు. ఈ ర్యాంకింగ్స్ భారత్ క్రికెటర్ల అద్భుత ప్రదర్శనకు ప్రతిఫలంగా నిలిచాయి. బుమ్రా, జైస్వాల్, కోహ్లీ, జడేజా, అశ్విన్ అందరూ తమ ర్యాం కులను మెరుగుపరుచుకోవడంతో, భారత జట్టు టెస్టుల్లో తన ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తోంది.

# రెండో టెస్టుకు కూడా శుభ్‌మన్ గిల్ దూరం??



ఇంట్రాస్క్వాడ్ వార్మప్ మ్యాచ్‌లో శుభమన్ గిల్ వేలికి గాయం అయిన విషయం తెలిసిందే. బోర్డర్ - గావస్కర్ ట్రోఫీలో ఆసీస్‌తో జరిగిన తొలి టెస్టులో గిల్ ఆడలేకపోయాడు. తాజాగా గిల్ యొక్క గాయంపై మరొక కీలక విషయం వెలుగులోకి వచ్చింది. వేలికి గాయం ఇంకా పూర్తిగా తగ్గకపోవడంతో, ప్రైమ్‌మినిస్టర్స్ %శ×% జట్టుతో జరిగే రెండు రోజుల వార్మప్ మ్యాచ్‌లో అతడు ఆడడం కష్టమే. అలాగే, అడిలైడ్ వేదికగా పింక్‌బాల్ టెస్టులో కూడా అతడు అందుబాటులో ఉండకపోవచ్చని క్రికెట్ వర్గాలు సూచిస్తున్నాయి. గిల్‌కు కనీసం రెండు నుండి మూడు వారాలు విశ్రాంతి అవసరమని బీసీసీఐ వర్గాలు తెలిపాయి. ఈ విశ్రాంతి తర్వాతే అతని గాయం పరిస్థితిని పరిశీలించి, మళ్ళీ పరీక్షిస్తారు. "శుభ్‌మన్ గిల్‌కు కనీసం 14 రోజుల విశ్రాంతి అవసరమని వైద్య బృందం సూచించింది.వార్మప్ మ్యాచ్‌లో అతడు ఆడడు. రెండో టెస్టు డిసెంబర్ 6న ప్రారంభం కానుంది. అప్పటికే గాయం పరిస్థితిని పరిశీలించి, నిర్ణయం తీసుకుంటారు.గాయం పూర్తిగా తగ్గకపోతే, రెండో టెస్టుకు అతడు దూరం కావడం ఖాయం. గాయం తగ్గితే, రెండో టెస్టుకు ముందు ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొని, తుది జట్టుపై నిర్ణయం తీసుకుంటాం" అని బీసీసీఐ వర్గాలు తెలిపారు. సీనియర్ పేసర్ మహ్మద్ షమీ ఆసీస్‌కు చేరడంపై ఇంకా అనిశ్చితి కొనసాగుతోంది. రంజీ ట్రోఫీలో తన ఫామ్, ఫిట్‌నెస్‌ను నిరూపించుకున్న షమీ, ఐపీఎల్ మెగా వేలంలో కూడా మంచి ధర అందుకు న్నాడు. అయితే, రెండో టెస్టుకు షమీ ఆసీస్‌కు చేరతారని ఎటువంటి అధికారిక ప్రకటనలు లేవు. "షమీని ఆసీస్‌కు పంపించడంపై ఎలాంటి చర్చలు జరగలేదు. అక్కడి మైదానాలు ఫాస్ట్ బౌలర్లకు అనుకూలంగా ఉంటాయని తెలుసు. జట్టులో ఇప్పటికే చాలామంది పేసర్లు ఉన్నారు. పెర్త్‌లో ఫాస్ట్ బౌలర్లు మంచి ప్రదర్శన ఇచ్చారు" అని బీసీసీఐ వర్గాలు తెలిపారు. ఆస్ట్రేలియాతో రెండో టెస్టుకు దాదాపు పది రోజులు మాత్రమే ఉంది.తొలి టెస్టుకు దూరమైన రోహిత్ శర్మ జట్టుతో చేరాడు. అయితే, అతడు ఎవరి స్థానంలో వస్తాడనేది ఒక ప్రశ్నగా మారింది. ఓపెనర్‌గా వచ్చిన కేఎల్ రాహుల్ కీలక ఇన్నింగ్స్‌లతో ఆకట్టుకున్నాడు. అలాగే, దేవదత్ పడిక్కల్ కూడా రెండో ఇన్నింగ్స్‌లో మెరుగైన ప్రదర్శన ఇచ్చాడు.



# నా కెరీర్‌లో ఎక్కువ కష్టపడింది వర్షం సినిమాకే

తమిళ బ్యూటీ త్రిష కృష్ణన్ వర్షం సినిమాతో తెలుగు ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. ప్రభాస్ కథానాయకుడిగా వచ్చిన ఈ చిత్రం 2004లో వచ్చి మంచి విజయాన్ని అందుకోవడమే కాకుండా త్రిషకు ఉత్తమ నటిగా ఫిలిం ఫేర్ అవార్డు తెచ్చిపెట్టింది. అయితే తన కెరీర్‌లో ఇప్పటివరకు అత్యంత కష్టపడిన సినిమా అంటే వర్షం సినిమానే అని చెప్పుకొచ్చింది ఈ భామ. రీసెంట్‌గా ఒక తమిళ అవార్డుల వేడుకలో పాల్గొన్న త్రిష కృష్ణన్ తన అమ్మ ఉమ కృష్ణన్‌తో హాజరైంది. అయితే అవార్డు తీసుకోవడానికి వేదికపైకి త్రిష వెళ్లగా.. యాంకర్ త్రిష అమ్మను అడుగుతూ.. త్రిష కృష్ణన్ తన కెరీర్‌లో ఏ సినిమాకు అత్యంత కష్టపడిందని అడుగుతుంది. దీనికి ఉమ కృష్ణన్ మాట్లాడుతూ.. త్రిష కెరీర్‌లో చాలా కష్టపడిన చిత్రం వర్షం. ఈ సినిమా కోసం 45 రోజులు వర్షంలోనే గడిపాం. ఇదంత చూసి ఈ సినిమా మానేసి చెన్నైకి వెళదాం అనుకున్నాం. కానీ ధైర్యంతో ముందుకు నడిచాం. ఈ సినిమా విడుదలయ్యాక మా కష్టం అంతా మర్చిపోయం. సినిమా చాలా పెద్ద హిట్ అయ్యింది. అని చెప్పగానే.. త్రిష కూడా అవును వర్షం సినిమాకే నేను చాలా కష్టపడ్డాను అంటూ చెప్పుకొచ్చింది. వర్షం సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చి ఆ తర్వాత స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది త్రిష. తెలుగులో నువ్వొస్తానంటే నేనొద్దంటానా, అతడు, పౌర్ణమి, స్టాలిన్, సైనికుడు, ఆడవారి మాటలకు అర్థాలే వేరులే, కృష్ణ, బుజ్జిగాడు వంటి చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవితో కలిసి విశ్వంభర అనే పాన్ ఇండియన్ సినిమాలో నటిస్తుంది.



# కాబోయే భర్తను పరిచయం చేసిన కీర్తి సురేష్

దక్షిణాది అగ్ర కథానాయికల్లో ఒకరైన కీర్తి సురేశ్ త్వరలోనే పెళ్లి పీటలు ఎక్కబోతున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోన్న విషయం తెలిసిందే. తన చిరకాల మిత్రుడు ఆంటోనీ తట్టిల్‌తో ఏడడుగులు వేయబోతున్నారంటూ తమిళ మీడియాతో పాటు ఇటు తెలుగులో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి.

ఈ నేపథ్యంలో కీర్తి తాజాగా కీలక ప్రకటన చేశారు. సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను నిజం చేస్తూ.. తన బాయ్‌ఫ్రెండ్‌ను కీర్తి సురేశ్ తాజాగా పరిచయం చేశారు. ఆంటోని తట్టిల్‌తో 15 ఏళ్లుగా ప్రేమలో ఉన్నట్లు స్పష్టం చేశారు. ఈ మేరకు ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టారు. ఇద్దరూ సూర్యుడివైపు చూస్తున్న ఓ అందమైన ఫొటోను పంచుకున్నారు. ట్వీట్‌కు లవ్ సింబల్‌తో అని క్యాప్షన్ పెట్టారు. ఈ ట్వీట్ చూసిన అభిమానులు, నెటిజన్లు కీర్తికి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఆంటోనీ దుబాయ్‌కి చెందిన వ్యాపారవేత్త అని తెలిసింది. వీరిద్దరూ కలిసి ఒకే పాఠశాలలనే చదివినట్లు సదరు కథనాలు పేర్కొంటున్నాయి. ఈ హైస్కూల్ ప్రేమికులు ఇప్పుడు వివాహ బంధంతో ఒక్కటి కాబోతున్నారు. కాగా, డిసెంబర్ రెండో వారంలో డెస్టినేషన్ వెడ్డింగ్ జరగనుందని సమాచారం. డిసెంబర్ 11, 12 తెదీల్లో గోవాలో గ్రాండ్ వెడ్డింగ్ జరగబోతోందంట. ఈ వివాహ వేడుకకు కుటుంబ సభ్యులు, అత్యంతసన్నిహితులు మాత్రమే హాజరుకానున్నట్లు తెలిసింది.




# డాక్యుమెంటరీపై కోర్టును ఆశ్రయించిన ధనుష్...

**నయన దంపతులపై దావా**

లేడీ సూపర్ స్టార్ నయనతార.. తమిళ స్టార్ ధనుష్ మధ్య వివాదం మరింత ముదురుతోంది. నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ అవుతున్న నయన్ డాక్యుమెంటరీ విషయంలో ధనుష్ వెనక్కి తగ్గడం లేదు. ఈ డాక్యుమెంటరీలో తన అనుమతి లేకుండా 'నేనూ రౌడీనే' మూవీ షూటింగ్ క్లిప్పింగ్స్‌ని వాడుకున్నారంటూ రూ.10కోట్ల పరిహారం ఇవ్వాలని ధనుష్ ఇప్పటికే డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఈ వ్యవహారంపై ధనుష్ కోర్టును ఆశ్రయించారు. అనుమతి లేకుండా నేను రౌడీనే సినిమా విజువల్స్‌ను వాడుకున్నారని ధనుష్ నిర్మాణ సంస్థ వండర్‌బార్ ఫిల్మ్స్ మద్రాస్ హైకోర్టులో దావా వేసింది. నయన్ దంపతులతోపాటు వారికి చెందిన రౌడీ పిక్చర్స్‌పై కూడా దావా వేసింది. ధనుష్ పిటిషన్‌ను పరిశీలించిన ధర్మాసనం.. విచారణకు అంగీకరించింది.

కాగా, నయన్.. ధనుష్ మధ్య గతకొంత కాలంగా వార్ కొనసాగుతున్న విషయం తెలిసిందే. నయనతార పెళ్లితో పాటు ఆమె జర్నీకి సంబంధించిన ఆసక్తికరమైన విషయాలు ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్ 'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' అనే డాక్యుమెంటరీని రూపొందించింది. ఈ డాక్యుమెంటరీ ప్రస్తుతం ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోంది. అయితే, ఈ డాక్యుమెంటరీలో ధనుష్ నిర్మాతగా వ్యవహరించిన 'నేనూ రౌడీనే' మూవీ షూటింగ్ క్లిప్పింగ్స్‌ని వాడుకున్నారు. ఆ క్లిప్పింగ్‌ను డాక్యుమెంటరీలో వాడుకునేందుకు అనుమతి లేకపోవడంతో రూ.10కోట్ల పరిహారం ఇవ్వాలని ధనుష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు నయనతారకు లీగల్ నోటీసులు కూడా పంపారు. ఈ క్రమంలోనే ధనుష్‌ని లక్ష్యంగా చేసుకొని నయనతార ఓ బహిరంగ లేఖను విడుదల చేసింది.

# అక్కినేని చిన్నకోడలు బ్యాక్ గ్రౌండ్ మీకు తెలుసా..?



యువ హీరో అక్కినేని అఖిల్ త్వరలో ఓ ఇంటివాడు కాబోతున్నాడు. ఆయన నిశ్చితార్థం జైనబ్ రవ్జీతో జరిగింది. ఈ విషయాన్ని అఖిల్ తండ్రి, అగ్ర నటుడు నాగార్జున మంగళవారం తన సోషల్‌మీడియా ఖాతా ద్వారా అధికారికంగా ప్రకటించారు. అయితే, ప్రస్తుతం అక్కినేని ఇంటికి కాబోయే కోడలు జైనబ్ గురించి తీవ్రంగా చర్చ నడుస్తోంది. ఆమె ఎవరు..? బ్యాగ్రౌండ్ ఏంటి..? అంటూ నెటిజన్లు, అక్కినేని అభిమానునలు తెగ సెర్చ్ చేసేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆమె గురించి ఆసక్తికర విషయాలు మీకోసం.. సోషల్ మీడియా కథనాలు, టాలీవుడ్ సర్కిల్ నుంచి అందిన సమాచారం ప్రకారం.. 27 ఏళ్ల జైనబ్‌కు చాలా పెద్ద బ్యాగ్రౌండే ఉన్నట్లు తెలిసింది. హైదరాబాద్‌లో పుట్టిన జైనబ్ రవ్జీ ముంబైలో స్థిరపడినట్లు సమాచారం. ఆమెకు చిత్రకారిణి, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌గా మంచి పేరుంది. మన దేశంలోనే కాకుండా దుబాయ్, లండన్‌లోనూ ప్రదర్శనలిచ్చినట్లు తెలిసింది. అంతేకాదు.. ఎంఎఫ్ హుస్సేన్ దర్శకత్వంలో 'మీనాక్షి: ఎ టేల్ ఆఫ్ థ్రీ సిటీస్' సినిమాలో కూడా జైనబ్ రవ్జీ యాక్ట్ చేశారు. ఆ సినిమాలో సీనియర్ హీరోయిన్ టబు, కునాల్ కపూర్ నటించారు. పెయింటర్‌గా మంచి పేరున్నా.. జైనబ్ రవ్జీ చాలా లో-ప్రొఫైల్ మెయిన్‌టెయిన్ చేస్తుంటారు. ఇక ఆమె తండ్రి జుల్ఫీ రవ్జీ రియల్ ఎస్టేట్ టైకూన్. ఈ రంగంలో ఆయనకు 30 ఏళ్ల అనుభవం ఉంది. అంతేకాదు ఆయన ఆంధ్రప్రదేశ్‌లో గత ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి సీఎం జగన్ మోహన్‌రెడ్డికి ముఖ్య సలహాదారునిగా పనిచేశారు.

# హాయ్.. నేను రానా దగ్గుబాటిలో సందడి చేసిన శ్రీలీల, జొన్నల గడ్డ



టాలీవుడ్ యాక్టర్ రానా దగ్గు బాటి కాంపౌండ్ నుంచి వస్తోన్న టాక్ షో ది రానా దగ్గుబాటి షో. హాయ్.. నేను రానా దగ్గుబాటి.. అవును ఇది ఒక షో. కానీ మీరంతా ఈ షో దేని గురించి ఆశ్చర్యపోతున్నారు. నాకింకా ఏం తెలియదు.. అంటూ రానా షేర్ చేసిన ఇంట్రో వీడియో ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతోంది. తాజాగా సెకండ్ ఎపిసోడ్ ప్రోమోను విడుదల చేశారు మేకర్స్. ఈ ఎపిసోడ్‌లో సిద్దు జొన్నలగడ్డ, శ్రీలీల సందడి చేశారు. డీజే టిల్లు స్టైల్‌లో సిద్దు, శ్రీలీల మధ్య వచ్చే ప్రోమో ఫన్‌గా సాగుతూ క్యూరియాసిటీ పెంచుతోంది. సరదా చిట్‌చాట్, ఆటపాటలతో ఎపిసోడ్ ఉండబోతున్నట్టు ప్రోమో హింట్ ఇచ్చేస్తుంది. ఈ ప్రోమోపై ఓ లుక్కేయండి మరీ. ఫుల్ ఎపిసోడ్ శనివారం అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్ కానుంది. ఫస్ట్ ఎపిసోడ్‌లో నాని, తేజ సజ్జా, ప్రియాంకా అరుళ్ మోహన్ గెస్టులుగా హాజరయ్యారు. టాక్ షో నెక్స్ట్ ఎపిసోడ్స్‌లో నాగచైతన్య, ఎస్-ఎస్ రాజమౌళి, దుల్కర్ సల్మాన్, రాంగోపాల్ వర్మ, మీనాక్షి చౌదరి, రిషబ్ శెట్టి లాంటి స్టార్ సెలబ్రిటీలతో సందడిగా సాగనుంది.

# సూర్య, రాంచరణ్ పేర్లు చెప్పిన డైరెక్టర్ నార్తన్

కన్నడ స్టార్ యాక్టర్ శివరాజ్‌కుమార్ హీరోగా నార్తన్ డైరెక్ట్ చేసిన బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచిన విషయం తెలిసిందే. రీసెంట్‌గా ఈ సినిమాకు సీక్వెల్‌గా వచ్చిన భైరథి రణగల్‌తో మరో హిట్టందుకున్నాడు నార్తన్. కాగా ఈ టాలెంటెడ్ డైరెక్టర్ నెక్స్ట్ సినిమాపై చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. నా కొత్త ప్రాజెక్టు కేవీఎన్ ప్రొడక్షన్స్ తో చేయబోతున్నా. కానీ హీరోపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. లీడ్ రోల్ కోసం సూర్య, రాంచరణ్ పేర్లను పరిశీలిస్తున్నాం. కన్నడ యాక్టర్ పేరు కూడా ఉంది. హీరోను ఫైనల్ చేసిన తర్వాత ప్రొడక్షన్ హౌస్ నుంచి అధికారిక ప్రకటన చేస్తామని చెప్పాడు నార్తన్. రాంచరణ్ నార్తన్‌తో సినిమా చేయబోతున్నాడని చాలా కాలంగా పుకార్లు తెరపైకి వస్తున్నా.. ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి ప్రకటన రాలేదు. ఇప్పుడిక నార్తన్ టాలీవుడ్ యాక్టర్ రాంచరణ్ పేరు ప్రస్తావించడంలో దాదాపు ఈ ప్రాజెక్ట్‌లో ఫైనల్ అయిపోయినట్టేనని అభిమానులు తెగ ఎక్జయిట్ అవుతున్నారు. రాంచరణ్ ప్రస్తుతం బుచ్చిబాబు సాన దర్శకత్వంలో ఆర్‌సీ 16 సినిమా చేస్తున్నాడని తెలిసిందే. ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. మరోవైపు సూర్య ప్రస్తుతం కార్తీక్ సుబ్బరాజు, ఆర్జే బాలాజీ సినిమాలతో బిజీగా ఉన్నాడు.

